పెన్ పవర్
తెలంగాణ రౌండప్


ముని్సపాలిటీకి గిఫ్ట్ డీడ్ చేసిన స్థలంలో రుద్ర కన్‌స్ట్రక్షన్ కమాన్, సీసీరోడ్డు..




# 'రుద్ర'ను సందర్శించిన..! హెచ్‌ఎండిఏ బృందం..!

## వివరాలు ఫొటోలు మీడియాకు ఇవ్వకుండా గోప్యత..

## దుండిగల్‌లో రుద్ర కన్‌స్ట్రక్షన్ సందర్శించిన హెచ్‌ఎండీఏ ప్లానింగ్ విభాగం బృందం..

- హెచ్‌ఎండీఏ పర్మిషన్ల ముసుగులో అక్రమాలకు 'రాజమార్గం'..!
- ముని్సపాలిటీకి గిఫ్ట్ చేసిన స్థలానికే ప్రైవేట్ 'ఎంవోయూ'పై తీవ్ర ప్రశ్నలు..
- మార్టిగేజ్ చేసిన స్థలంపై మళ్లీ రుద్ర కన్‌స్ట్రక్షన్స్‌తో ఎంవోయూ ఎలా సాధ్యం..?
- అప్రోచ్ రోడ్డు లేకుండానే రాయల్ విలేజ్-2 ప్రాజెక్ట్‌కు అనుమతులు..!
- గిఫ్ట్ డీడ్ వివరాలు పరిశీలించకుండానే గుడ్డిగా హెచ్‌ఎండీఏ పర్మిషన్లు ఇచ్చిందా..?
- నిబంధనల ఉల్లంఘనలపై వరుస కథనాలు వస్తున్నా.. అధికారుల తీరుపై విమర్శలు..
- స్థానిక టౌన్‌ప్లానింగ్ అధికారులకే సమాచారం లేదట..?
- హెచ్‌ఎండీఏ అధికారుల 'సీక్రెట్' విజిట్ దేసికి..?బండారం బయట పడకుండనా..?
- రుద్ర నిర్మాణ సంస్థను పరిశీలించిన అధికారులు వివరాలూ గోప్యమేనా.?
- చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల సమీపంలో ఎన్‌వోసీల ప్రస్తావనే ఉండదా?
- అనుమతులు మంజూరు చేసిన తర్వాత నిబంధనల ఉల్లంఘనలపై పర్యవేక్షణేది..?
- హెచ్‌ఎండీఏ ప్లానింగ్ విభాగం తీరుపై ఉన్నతస్థాయి విచారణకు సర్వత్రా డిమాండ్..!

మరోవైపు ఒకప్పుడు లోకల్‌బాడి, స్థల పరిశీలన కూడా ఉండేది.. ఏదో కొంపలు మునిగిపోయినట్లు "ఇన్‌స్టాంట్ అప్రువల్ పేరుతో" అనుమతుల మంజూరుతో, అత్యంత ప్రమాదకరమైన అక్రమ కట్టడాలు, నిబంధనలు ఉల్లంఘన, ప్రజాప్రయోజనాలు కబ్జా, నిజాంపేట్ రుద్ర తరహా భారీ సెట్‌బ్యాకుల ఆక్రమణ.. ఇలా పలు విధాలుగా నిబంధనలకు తిలోదకాలు పలుకుతున్నారని, నిత్యం పత్రికల్లో వార్తా కథనాలతో దృష్టికి తీసుకెళ్ళినా, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ప్రశ్నలు లేవనెత్తుతోంది.. హెచ్‌ఎండిఏ అనుమతుల మాటున, బాధ్యత గల స్థానిక ముని్సపల్ వ్యవస్థలు, నిర్లక్ష్యం వహించడం, అక్రమ నిర్మాణ దారులకు వరంగా మారింది.. ఫలితంగా అధికారపార్టీ పాలనా వ్యవస్థపై ప్రభావం చూపుతూ, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ విషయమై హెచ్‌ఎండీఏ కమిషనర్ వెంటనే స్పందించి ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ కమిటీ వేసి రుద్ర లాంటి అక్రమ నిర్మాణ సంస్థలకు సహకరించిన ప్లానింగ్ విభాగాన్ని గాడిలో పెట్టాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు..

సీఎంసీ బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 1:



హెచ్‌ఎండిఏ అధికారుల బృందం సందర్శనపై.. ఊహాజనిత ఏఐ చిత్రం..

-4లో

# కొత్త ఓటర్ల నమోదుకు 4.43 లక్షల దరఖాస్తులే

- ఏఎస్‌డీడీ పేరుతో తొలగించిన ఓట్లే 73.39 లక్షలు
- 7వ తేదీతో ముగియనున్న ఫిర్యాదులు, అభ్యంతరాల గడువు

-5లో



# జీఎస్టీ వసూళ్లు రూ.2.03 లక్షల కోట్లు

**సెప్టెంబరులో 14.7% వృద్ధి**

**రూ.5,327 కోట్లు ఆర్జించిన తెలంగాణ**

**18% వృద్ధితో దక్షిణాది రాష్ట్రాల్లో తొలిస్థానం**




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో జీఎస్టీ వసూళ్లు సెప్టెంబరులో రూ.2,03,521 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 14.7% వృద్ధి నమోదైనట్లు కేంద్ర ఆర్థికశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. దేశీయ వ్యాపార కార్యకలాపాల ద్వారా రూ.1,37,996 కోట్లు, దిగుమతుల ద్వారా రూ.65,525 కోట్ల ఆదాయం వచ్చింది. రిఫండ్‌ల కింద రూ.27,001 కోట్ల మేర వెళ్లాయి. దీంతో నికర ఆదాయం రూ.1,76,520 కోట్లు, నికర వృద్ధి 18.1% మేర నమోదైంది. తెలంగాణ 18% వృద్ధితో రూ.5,327 కోట్ల ఆదాయం సముపార్జించింది. ఈ మేరకు సెప్టెంబరులో వృద్ధిపరంగా తెలంగాణ దక్షిణాది రాష్ట్రాల్లో తొలిస్థానం ఆక్రమించింది. కర్ణాటక 16%, కేరళం 11%, ఏపీ 6% వృద్ధిరేటు సాధించగా.. తమిళనాడు -5%, లక్షద్వీప్ -21%, పుదుచ్చేరి -31%లో పడిపోయాయి.

ఎస్‌జీఎస్టీ, ఐజీఎస్టీలో ఎస్‌జీఎస్టీ వాటాను పంచిన తర్వాత ఈ ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో తెలంగాణ 18% వృద్ధిరేటుతో రూ.26,287 కోట్ల ఆదాయం సొంతం చేసుకొంది. ఈ విషయంలో పుదుచ్చేరి 24%, కర్ణాటక 21%, కేరళం 19%, ఏపీ 18%, తమిళనాడు 16% వృద్ధిని నమోదు చేశాయి.

# 'రుద్ర'ను సందర్శించిన..! హెచ్ఎండిఏ బృందం..!





హెచ్ఎండిఏ యంత్రాంగం, ఊహాజనిత ఏఐ చిత్రం..

**మార్టిగేజ్ చేసిన అదే స్థలాన్ని రుద్రకు ఎంవోయూ చేయడం ఏ రకంగా చూడాలి.. చెల్లుబాటు కానీ ఎంవోయూ ను పరిగణలోకి తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం అధికారులకు తెలియదా..? లేక తెలిసే పనికిమాలిన సిఫార్సుల ఒత్తిళ్లకు, అమ్యామ్యాలకు తలొగ్గారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. కాగా హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం పూర్తిగా అదుపు తప్పిందని, పూర్తిగా పైరవీకారులకు పెద్దపీట వేస్తున్నారని రుద్ర తప్పుడు పర్మిషన్‌ల మంజూరులో బహిర్గతం అయిందని విమర్శలు లేవనెత్తుతోంది.. మరోవైపు సామాన్యులు నిబంధనలు పాటించి, అనుమతులకు దరఖాస్తు చేసుకుంటున్నా..! ప్రజలను ప్లానింగ్ విభాగం పీడిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.. ప్రభుత్వం అభాసుపాలు కాకముందే, ఉన్నతాధికారులు అప్రమత్తం కాక తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.**


గిఫ్ట్ డీడ్ చేసిన విశ్వసాయి లేఅవుట్..

-

3 పేజి తరువాయి

హెచ్ఎండీఏ పర్మిషన్‌లు మంజూరు అంటేనే, ఒకప్పటి గ్రామ పంచాయతీ అనుమతుల కంటే..! దిగజారుడుగా తయారయ్యాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.. పేరుకే మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ.. అక్కడ చట్టాలు, నిబంధనల అమలు అత్యంత అధ్వాన్నంగా ఉన్నాయని, దుండిగల్‌లో రుద్ర కన్‌స్ట్రక్షన్‌కు మంజూరు చేసిన తప్పుడు పర్మిషన్‌లతో తేటతెల్లం చేస్తోందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు ఏ ప్రాతిపదికన మంజూరు చేస్తున్నారో, తెలియదు కానీ.. ముడుపుల బరువుకు తగ్గట్టుగా హెచ్ఎండీఏ సహాయ సహకారాలు ఉంటాయని చర్చించుకుంటున్నారు.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైన హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం తీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది.. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ చేయడం, ఆ తర్వాత సంబంధిత ప్రాజెక్టుల పురోగతి, నిబంధనల ఉల్లంఘన, పట్టించుకోక పోవడం చూస్తుంటే..! ఈ వ్యవహారం, అక్రమార్కులకు హెచ్ఎండిఏ ప్లానింగ్ విభాగానికి పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నాకే పనులు కొనసాగుతున్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. చాలావరకు హెచ్ఎండిఏ అనుమతుల్లో, వెంచర్ నిర్వాహకులు, ఇదే తంతును అవలంబిస్తున్నట్టు, పలుచోట్ల నిరూపితమైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. చెరువులు, కుంటలు, నాలాల పక్కన నీటిపారుదల శాఖ నుండి 'ఎన్‌వోసి'..! ప్రభుత్వ భూముల పక్కన, కనీసం 'రెవెన్యూ ఎన్‌వోసి'లు లేకుండా అనుమతులు ఇవ్వడం సర్వసాధారణమై పోయింది.. ఒకవేళ ఎవరైనా నిజాయితీ అధికారులు కచ్చితంగా ప్రశ్నిస్తే.. రాజకీయ సిఫార్సులు ఉండనే ఉన్నాయని వ్యంగ్యారోపణలు చేసేవారు లేకపోలేదు.. ఓ వైపు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతుండగా మరో వైపు జలవనరులు సైతం కబ్జాలకు గురవుతున్నాయి.. ఇదే దుండిగల్ మండలం, దుండిగల్ సర్కిల్-59 పరిధిలోని బహదూర్‌పల్లి గ్రామంలో చెరువు నాలాపై ఫ్రైమార్క్ హైరైజ్ టవర్ ఎ-బ్లాక్ అందుకు ప్రత్యేక నిదర్శనంగా చెప్పవచ్చు..

## గుట్టుచప్పుడు కాకుండా హెచ్ఎండిఏ విజిట్..

రుద్ర అక్రమాలపై గురువారం విచారణకు వచ్చిన హెచ్ఎండిఏ ప్లానింగ్ విభాగం అధికారులు గుట్టుచప్పుడు కాకుండా వచ్చివెళ్లారు. దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పట్టణ ప్రణాళిక విభాగం అధికారికి మేము ఫీల్డు కు వచ్చామని మాత్రమే సమాచారం ఇవ్వడంలో అనుమానాలు వ్యక్తం అవుతుండగా..! మీడియాకు ఇవ్వకుండా గోప్యత పాటించడం వెనుక ఆంతర్యం ఏమటన్నది శోచనీయం.. ఈ వ్యవహారంలో హెచ్ఎండిఏ ప్లానింగ్ విభాగం బాధ్యతా రాహిత్యమా..? లేక రుద్ర కన్‌స్ట్రక్షన్ యాజమాన్యంతో ఉన్న సత్సంబంధాలో భాగమా..? అన్న ప్రశ్నలు కీలకంగా లేవనెత్తుతోంది.. స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారికి ఫోన్ చేసిన, ప్లానింగ్ విభాగం అధికారులు రుద్ర నిర్మాణ సంస్థ వద్దకు రమ్మని చెప్పడం ఒకవంతైతే.. తమకు ముందస్తు సమాచారం లేకుండా హెచ్ఎండిఏ అధికారులు విజిట్ చేశారని, దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి, తెలుపడం అంతా హాస్యాస్పదంగా ఉంది.. రుద్ర నిర్మిస్తున్న రాయల్ విలేజ్ 2 విఔట్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ అనుమతులు, ప్రాజెక్టు నిర్మిస్తున్న తీరును, నిబంధనల ఉల్లంఘన పరిశీలించి వెళ్లినట్లు సమాచారం. ఈ విషయం బహిర్గతమైతే, అధికారులు చిక్కుల్లో పడతామని భావించారో ఏమో తెలియదు కానీ.. పరిశీలనకు వచ్చి వెళ్లిన ప్లానింగ్ విభాగం అధికారులు యశ్వంత్ కుమార్, వరప్రసాద్, కుర్ధీస్లు మీడియాకు కానీ మున్సిపల్ కు ఎలాంటి విషయాన్ని వెల్లడించకుండా వెళ్లిపోవడం గమనార్హం.. చివరికి యశ్వంత్ కుమార్‌కు పెన్ పవర్ ప్రతినిధి ఫోన్‌లో మాట్లాడే ప్రయత్నం చేసినా, ఆయన స్పందించలేదు..

## రుద్ర కన్‌స్ట్రక్షన్‌తో 2025లో 'ఎంవోయు'..

గిఫ్ట్ డీడ్' వ్యవహారం ముగిసిన, సుమారు మూడేళ్ల తర్వాత, 24-05-2025న విశ్వసాయి టౌన్‌షిప్ ప్లాట్ యజమానులు-- రుద్ర కన్‌స్ట్రక్షన్స్ మధ్య కుదిరినట్లు పేర్కొన్న ఎంవోయూ ఈ హెచ్ఎండిఏ అనుమతుల
వివాదానికి తెరలేపింది.. అయిపోయిన పెళ్ళికి 'బాజాబజంత్రీలు' తదితర కార్యక్రమాలకు సిద్ధమైనట్టు ఉందన్న చందంగా ఉందన్న వ్యంగ్యారోపణలు చేస్తూ..! ఈ ఒప్పందంలో 45 అడుగుల రహదారి అభివృద్ధి, సీసీరోడ్డు, లైటింగ్, మొక్కల పెంపకం, డ్రైనేజీ, వర్షపు నీటి ప్రవాహానికి మార్గం, సెప్టిక్ ట్యాంక్ కనెక్షన్, ఎగ్జిట్ సదుపాయాలు వంటి అంశాలను, 'ఎంవోయు'లో ప్రస్తావించినట్లు తెలుస్తోంది..
అంతేకాకుండా 45 అడుగుల రహదారిపై 365 రోజులూ 24 గంటల రాకపోకలకు అవకాశం కల్పించేలా పరస్పర అంగీకారం ఉన్నట్లు ఎంవోయూలో పేర్కొన్నారు.. దీంతో అసలు మున్సిపాలిటీకి గిఫ్ట్ చేసిన స్థలంపై ప్రైవేటు ఎంవోయూ ఆధారంగా రహదారి, ఇతర మౌలిక వసతుల నిర్మాణానికి హక్కు ఎక్కడి నుంచి వచ్చిందన్న ప్రశ్నలే కీలకంగా తలెత్తుతున్నాయి..

## పైరవీలు అడ్డుపెట్టుకుని..! అవినీతికి పెద్దపీట..?

**హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం బరితెగింపుతో తప్పుడు అనుమతుల మంజూరుకు పాల్పడుతుంటే..! నిర్మాణ దారులు నిబంధనలను బేఖాతర్ చేస్తూ అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకుని, కాగల కార్యం చక్కపెట్టుకుంటున్నట్లు స్పష్టమౌతుంది.. టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొంత మంది అవినీతి అధికారులు పైరవీలు, అడ్డుపెట్టుకుని, అమ్యామ్యాలకే పెద్దపీట వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలోని దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 294, 195, 296, 620 సర్వే నెంబర్లలో రుద్ర నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న రాయల్ విలేజ్ 2 ప్రాజెక్ట్ అనుమతులు, అప్రోచ్ రోడ్డు లేకుండానే మంజూరు చేయడం వివాదాస్పదంగా తయారైంది.. దుండిగల్ మున్సిపాలిటీకి, ఆర్ఆర్ విశ్వసాయి డెవలపర్స్ 2022 లోనే, ప్రజాప్రయోజనాలు గిఫ్ట్ డీడ్ ద్వారా మార్టిగేజ్ చేసిన రోడ్డును, సెప్టిక్ ట్యాంక్ స్థలం ఆక్రమణపై, పలు పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నప్పటికీ.. అటు హెచ్ఎండిఏ అధుకారులు, ఇటు స్థానిక దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ అధికారులు, రుద్ర కన్‌స్ట్రక్షన్‌కి సహకరించే ధోరణితోనే వ్యవహరిస్తున్నారని విమర్శలు తలెత్తుతున్నాయి..**

## విశ్వసాయి టౌన్‌షిప్ 2022లో గిఫ్ట్ డీడ్ ..

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలోని సర్వే నంబర్‌లు 294,295,296, 620 లో, రుద్ర నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న రాయల్ విలేజ్ 2 ప్రాజెక్ట్ అనుమతుల హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించింది.. దుండిగల్ గ్రామ పరిధిలోని విశ్వసాయి టౌన్‌షిప్ లేఅవుట్‌కు సంబంధించి 29-11-2022న కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం.32001/2022గా గిఫ్ట్ డీడ్ రిజిస్టర్ అయినట్లు పత్రాలు సూచిస్తున్నాయి.. సర్వే నెంబర్లు 615(P), 616, 617, 618, 619(P), 620(P), 621(P)లోని మొత్తం 9,404.47 చదరపు గజాలు (7,862.13 చ.మీ.) ఓపెన్ స్పేస్‌ను ప్రజా ప్రయోజనాలు, ప్రజల సాధారణ వినియోగం కోసం మున్సిపాలిటీకి బదలాయించినట్లు గిఫ్ట్ డీడ్‌లో స్పష్టంగా పేర్కొన్నారు.. అంటే ఒకసారి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా మున్సిపాలిటీకి బదలాయించిన అదే స్థలాన్ని.. తర్వాత ప్రైవేటు సంస్థలు తమకు అనుకూలంగా, చేసుకున్న 'పరస్పర అవగాహన ఒప్పందం' (ఎంవోయు) చెల్లుబాటు అవుతుందా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది..**


SCANNED

भारतीय गैर न्यायिक
पचास रुपये रु.50
FIFTY RUPEES Rs.50
सत्यमेव जयते
INDIA
INDIA NON JUDICIAL

తెలంగాణ तेलंगाना TELANGANA

P 955874

CH. SWAPNA
LICENCED STAMP VENDOR
LIC. No.: 15-21-004/2014
Ren. No.: 15-21-014/2020
H.No. 201, Sri Krishna Nagar Colony, Gajularamaram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dt. Ph:8333050286

S.No. 26052 Date: 29/11/2022 Rs. 50/-
Sold to: Sama Rupavathy
S/o W/o D/o: Sama Ram Reddy
FOR WHOM: M/s R R Developers

**GIFT SETTLEMENT DEED FOR CHARITABLE PURPOSE GENERAL PUBLIC USE:**

This Deed of Gift Settlement for public purposes General Public Use is made and executed on this the 29th day of November 2022 by and between:

**M/s. R.R.DEVELOPERS (Partnership Firm) (Reg. No.2797/2012) (PAN AAPFR5566F),** having registered Office at Plot No.161, Durga Vihar Colony, Tirumalgherry, Secunderabad - 500 015 (Partnership was originally constituted on 24th October 2012 with two partners, Later on Reconstituted on 8th April 2013 with five partners and Now as on latest Reconstituted on 3rd September 2013 with six partners), represented by its Managing Partner **Smt. SAMA RUPAVATHY W/o. Sri SAMA RAM REDDY,** aged about 54 years, Occupation: Business, Resident of LIG -31, APHB, Balaji Nagar, Kukatpally, Hyderabad - 500 072., (PAN: AHDPR2350Q, AADHAR: 3000 8062 9914) (authorized by all the Partners of Partnership vide Resolution dated 15th March 2015)

Hereinafter called the "DONOR" shall unless repugnant to the subject or context shall mean and include all its respective legal heirs, agents assigns, administrators, successors, legal representatives etc.,

For RR DEVELOPERS
S.Rupavathi
Authorised Signatory

2022లో మున్సిపాలిటీకి గిఫ్ట్ డీడ్ చేసిన, డాక్యుమెంట్..


Phone No:
Sold To/Issued To:
P Naveen
For Whom/ID Proof:
RudhraConstructionsP

₹ 0000100/-

**MEMORANDUM OF UNDERSTANDING – CUM - AGREEMENT**

**THIS MEMORANDUM OF UNDERSTANDING** is made and executed on this the 24th Day **of May, 2025** at Hyderabad by and between:

**VISHWA SAI TOWNSHIP PLOT OWNERS** formed as a residential community built in open land admeasuring Ac 30.08 Gts in **Sy Nos 615(P), 616(P), 617, 618, 619(P), 620 (P) & 621 (P), SITUATED AT DUNDIGAL VILLAGE, MEDCHAL-MAKLAJGIRI DIST., TELANGANA 500043**

Hereinafter to be called and referred as the **"FIRST PARTY"** which term unless the context repugnant thereto shall mean and include all his/her/their heirs, successors, representatives, executors, administrators, and assignees etc., of the **FIRST PART**.

**AND**

**M/s. RUDHRA CONSTRUCTIONS PRIVATE LIMITED,** having its Registered Office at RUDHRA HOUSE 3rd AND 4th FLOORS PLOT NOS.8&9, ANAND NAIDU NAGAR, PRAGATHI NAGAR, BACHUPALLY MANDAL, HYDERABAD-500090. **Rep.by its Managing Director: SRI.PALLEMPATI NAVEEN S/O.SRI.P.RAMACHANDRA RAO,** aged about 44 Years, Occupation: Business, Resident of FLAT NO. 403, PLOT NOS. 98, 99 AND 100, RAMACHANDRA RESIDENCY, SRINIVASA NAGAR COLONY, NIZAMPET, HYDERABAD-90, TELANGANA STATE. **(PAN NO. AAHCR6185M) (AADHAR NO. 2431 7526 2786)**

Hereinafter to be called and referred as the **"SECOND PARTY"** which term unless the context repugnant thereto shall mean and include all his/her/their heirs, successors, representatives, executors, administrators, and assignees, Plot Owners/ Residential Owners, Vehicles etc., of the **SECOND PART**.

**WHEREAS, The FIRST PARTY** herein are formed as a residential community in open land admeasuring Ac 30.08 Gts, in **Sy Nos 615(P), 616(P), 617, 618, 619(P), 620 (P) & 621 (P), SITUATED AT DUNDIGAL VILLAGE, MEDCHAL-MAKLAJGIRI DIST., TELANGANA 500043.**

1. x
2. x

For RUDHRA CONSTRUCTIONS PVT. LTD.
Managing Director

2025లో విశ్వసాయి లేఅవుట్, రుద్ర నడుమ కుదుర్చుకున్న.. ఎంవోయూ..








దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ మొక్కుబడిగా ఫొటోషూట్ చర్యలు..

# నేడు జర్నలిస్టుల పోస్ట్‌కార్డు ఉద్యమం..!

●షాపూర్‌నగర్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం..!
●టీయూడబ్ల్యూజే హెచ్-143 కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు సుగ్రీవుడు పిలుపు..!

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, అక్టోబర్ 1:**జర్నలిస్టులకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నగదు రహిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సుగ్రీవుడు ముదిరాజ్ పిలుపు నిచ్చారు.. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ పిలుపుమేరకు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకట్ ఆదేశాలతో దశలవారీ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వెంటనే నగదు రహిత ఆరోగ్య కార్డులు జారీ చేయాలని, ఈహెచ్‌ఎస్ (ఈహెచ్‌ఎస్) పథకాన్ని పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ 50 పైసల పోస్ట్‌కార్డుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తమ సమస్యలు, డిమాండ్లను తెలియజేయాలని కోరారు.. జర్నలిస్టులు పంపే పోస్ట్‌కార్డులను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించాలని సూచించారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అక్టోబర్ 2న ఉదయం 10 గంటలకు షాపూర్‌నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద పోస్ట్‌కార్డు ఉద్యమం, నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సుగ్రీవుడు ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు హాజరుకానున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



సుగ్రీవుడు ముదిరాజ్.. టీయూడబ్ల్యూజే హెచ్-143 కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు

## తెలంగాణకు అమిత్ షా రాక

### అక్టోబర్ 4న రాష్ట్రంలో అమిత్ షా పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నెల 4 న అయన పర్యటన ఖరారయింది. ఒక్కరోజు ముందే హైదరాబాద్కు చేరుకోనున్న కేంద్ర హోంమంత్రి, అక్టోబర్ 3వ తేదీ .. రాత్రి 9:10 గంటలకు బేగంపేట ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. హోటల్ కాకతీయలో రాత్రి బస చేస్తారు. అక్టోబర్ 4, ఆదివారం రోజు ఉదయం బేగంపేట నుంచి (మెదక్) తూప్రాన్కు హెలికాప్టర్లో పయనం అవుతారు. మెదక్ జిల్లా తూప్రాన్లో ఊర్జా ఇండస్ట్రియల్ పార్క్కు అమిత్ షా చేరుకుంటారు. అక్కడ సబర్ డెయిరీ మిల్క్ ప్లాంట్కు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11:45 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. తూప్రాన్లోనే అయన భోజనం చేయనున్నారు. తూప్రాన్ నుంచి హెలికాప్టర్లో కరీంనగర్కు అమిత్ షా చేరుకుంటారు. కరీంనగర్లో ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఇన్స్టిట్యూట్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:40 నుంచి సాయంత్రం 4:10 వరకు సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొంటారు. తరువాత కరీంనగర్ నుంచి హెలికాప్టర్లో బేగంపేటకు తిరుగు ప్రయాణం అవుతారు. సాయంత్రం 5:15 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

## ఆస్తుల మీద విచారణకు సిద్ధమని లేఖ రాయండి

**హైదరాబాద్ పెన్ పవర్:** 'మా ఆస్తుల మీద చర్చకు మేం సిద్ధం. విచారణ చేయండి లేదా మా ఆస్తుల మీద చర్చకు ప్రత్యేకంగా అసెంబ్లీ పెట్టండి' అని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వానికి లేఖ రాయాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం సూచించారు. మూడు హోటళ్లకు సంబంధించిన ఆదాయం, పన్నుల వివరాలను చూపించాలని కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి వేముల గురువారం సీఎల్పీ మీడియా హాలులో మాట్లాడారు. 'సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటనతో కేటీఆర్ అభద్రతా భావంలోకి వెళ్లారు. ఒకవైపు తెలంగాణ కోసం వందల మంది ఆత్మబలిదానాలకు పాల్పడితే.. రాష్ట్ర సంపదనంతా దోచుకొని దేశంలోనే సంపన్నమైన రాజకీయ కుటుంబంగా కల్వకుంట్ల కుటుంబం ఎదిగింది. తాతల కాలం నుంచే ఆస్తులుంటే ఆ వివరాలను కేసీఆర్ 2004 ఎన్నికల అఫిడవిట్‌లో ఎందుకు చూపించలేదు? కేటీఆర్ కూడా ఎన్నికల అఫిడవిట్‌లో హోటళ్ల గురించి ఎందుకు ప్రస్తావించలేదు?' అని ప్రశ్నించారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు 'గ్యారంటీ'

### రూ.17,300 కోట్ల అదనపు రుణానికి మార్గం సుగమం

### మరో రూ.5 వేల కోట్ల ప్రభుత్వ గ్యారంటీ



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో రైతుల నుంచి 2026-27 ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం సేకరణ సజావుగా సాగేందుకు వీలుగా అవసరమైన ఆర్థిక వనరుల్ని సమకూర్చేందుకు, గ్యారెంటీ ఇచ్చేందుకు క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పౌరసరఫరాల శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనలకు గురువారం జరిగిన సమావేశంలో ఆమోదం తెలిపింది. పాత రుణాలు, ఇతర అప్పులతో సంబంధం లేకుండా ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లకే ఉపయోగించేలా రూ.17,300 కోట్ల అదనపు రుణానికి మార్గం సుగమం చేసింది. పౌరసరఫరాల సంస్థకు ప్రభుత్వపరంగా ఇచ్చే గ్యారంటీని పెంచింది. పౌరసరఫరాల సంస్థతో పాటు టీజీ మార్క్‌ఫెడ్‌ను ధాన్యం కొనుగోళ్లకు అదనపు ఏజెన్సీగా గుర్తించేందుకు కూడా ఆమోదం తెలిపింది. వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు ఆర్బీఐ నుంచి రూ.17,300 కోట్ల వరకు ఫుడ్ క్రెడిట్ తీసుకునేందుకు పౌరసరఫరాల సంస్థ కోరగా... మంత్రి మండలి ఆమోదించింది. వానాకాలం సీజన్‌లో కొనుగోలు కేంద్రాలకు సుమారు 70 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని పౌరసరఫరాల సంస్థ అంచనా వేసింది. టన్నుకు సగటున రూ.24,610 చొప్పున మొత్తం వ్యయం సుమారు రూ.17,227 కోట్లు అవుతుందని పేర్కొంది. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్( ఎన్‌సీడీసీ), ఆర్బీఐ నుంచి పౌరసరఫరాల సంస్థ తీసుకున్న రుణాల మొత్తం 2026 సెప్టెంబరు 1 నాటికి రూ.1,24,596.65 కోట్లు. ఎన్‌సీడీసీ రుణ పరిమితి నిబంధనలతో కొత్తగా మంజూరయ్యే రుణం వానాకాలంలో మొత్తం ధాన్యం కొనుగోళ్ల అవసరాల్ని తీర్చకపోవచ్చని సంస్థ వివరించింది."2026-27(ఖరీఫ్)లో సుమారు రూ.17,227 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ఎన్‌సీడీసీ సీలింగ్ విధానాన్ని కొనసాగిస్తే కొత్తగా మంజూరయ్యే తక్కువ మొత్తం రుణం ధాన్యం కొనుగోళ్లకు సరిపోదు. అందువల్ల ఆర్బీఐ ఫుడ్ క్రెడిట్‌ను వినియోగించుకునే ముందస్తు అనుమతి ఇవ్వాలి"అని పౌరసరఫరాల సంస్థ కోరగా ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. ధాన్యం కొనుగోళ్లకు నిధులు సకాలంలో సమకూరేలా చర్యలు తీసుకోవాలని సంస్థకు సూచించింది.

గ్యారంటీ పరిమితి రూ.53,000 కోట్ల నుంచి రూ.58,000 కోట్లకు..

ధాన్యం సేకరణకు అవసరమైన వర్కింగ్ క్యాపిటల్ కోసం పౌరసరఫరాల సంస్థకు ఇచ్చే ప్రభుత్వ గ్యారంటీ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.53,000 కోట్ల నుంచి రూ.58,000 కోట్లకు పెంచాలని క్యాబినెట్‌కు పౌరసరఫరాల శాఖ విజ్ఞప్తి చేసింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.2,000 కోట్లు, యూకో బ్యాంక్ రూ.2,000 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.1,500 కోట్లు సేకరించాలనే ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వ విధించే 2 శాతం గ్యారంటీ కమిషన్‌ను మినహాయించాలని కోరింది. ఆ మినహాయింపు ఇవ్వలేని పక్షంలో ఆ మొత్తాన్ని 'రైస్ సబ్సిడీ' రూపంలో చెల్లించాలని ప్రతిపాదించింది. ప్రభుత్వ గ్యారంటీని రూ.53,000 కోట్ల నుంచి రూ.58,000 కోట్లకు అంటే మరో రూ. 5 వేల కోట్లు పెంచేందుకు ఆర్థిక శాఖ ఆమోదించినప్పటికీ, 2 శాతం గ్యారంటీ కమిషన్‌ను రాష్ట్ర కన్సాలిడేటెడ్ ఫండ్‌కు చెల్లించాలని సూచించింది.

## రేవంత్ 'నల్లమల పులి' కాదని, చంద్రబాబు వద్ద 'పిల్లి'

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో తనకు హోటళ్ల వ్యాపారం ఉందంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనకు హోటల్ వ్యాపారం ఉందన్న విషయం కొత్తగా బయటపడినది కాదని.. 2009 అసెంబ్లీ ఎన్నికల అఫిడవిట్‌లోనే తాను ఆ వివరాలను స్పష్టంగా వెల్లడించానని తెలిపారు.

తన అఫిడవిట్‌లోని విషయాన్నే ఇప్పుడు కొత్తగా కనుగొన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. "నేను 2009లోనే ఈ విషయాలు చెప్పాను. కొలంబస్ లేదా వాస్కోడిగామా లాగా రేవంత్ రెడ్డి ఇప్పుడు కొత్తగా కనుగొన్నదేంటి?" అంటూ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 1999లో ఒక హోటల్‌తో ప్రారంభమైన తమ వ్యాపారం, క్రమంగా విస్తరించి ప్రస్తుతం నగరంలో మూడు హోటళ్లు ఉన్నాయని వివరించారు. చట్టబద్ధంగా వ్యాపారం చేయడం నేరమా అని ఆయన ప్రశ్నించారు.

**సిరిసిల్ల పర్యటనపై తీవ్ర విమర్శలు**

ఇటీవల సిరిసిల్లను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి శైలిపై కేటీఆర్ మండిపడ్డారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న నేతన్నల కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందిస్తారని ఆశించామని కానీ పర్యటన మొత్తం తమపై బురద చల్లడానికే పరిమితమైందని ఆరోపించారు. కేవలం రాజకీయ విమర్శలు చేయడానికే అయితే హైదరాబాద్‌లోనే సమావేశం పెట్టుకోవచ్చని సిరిసిల్లకు రావడం ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తనను తాను 'నల్లమల పులి'గా అభివర్ణించుకోవడాన్ని కేటీఆర్ ఎద్దేవా చేశారు. నిజంగానే పులి అయితే 4 వేల మంది పోలీసుల భద్రత, ఆరుగురు మంత్రులు, పీసీసీ అధ్యక్షుడి తోడు లేకుండా సిరిసిల్లకు వెళ్లలేకపోయారా అని నిలదీశారు. రేవంత్ 'నల్లమల పులి' కాదని, చంద్రబాబు వద్ద 'పిల్లి' లాంటి వారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



**కాంగ్రెస్ ఆరోపణలపై సవాల్**

కాళేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా-ఈ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాల్లో బీఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెట్టేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించినా ఏమీ సాధించలేకపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ నిర్మించిన నూతన సచివాలయాన్ని 'రాజమహల్' అని.. ప్రగతి భవన్‌లో 150 బెడ్‌రూమ్‌లు, బంగారు బాత్‌రూమ్‌లు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది కాబట్టి ఆ ఆరోపణలను నిరూపించి చూపాలని ఆయన సవాల్ విసిరారు.

హోటల్ వ్యాపారం వివరాల నుంచి సిరిసిల్ల పర్యటన వరకు కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం రానున్న రోజుల్లో మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి.

## పర్యావరణం ద్వారానే ప్రజాహితం

**హైదరాబాద్ పెన్ పవర్:** పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారానే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ కత్తి శ్రీనివాస్ అన్నారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు మేనేజర్లు,సిబ్బందితో కలిసి గురువారం స్థానిక సప్తగిరి కాలనీ లోయర్ మానేరు డ్యాం వద్ద మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికి పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా గుర్తించాలని ఆయన కోరారు.గాలి, నీరు, నేల మరియు జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమని అన్నారు.మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.

**గ్రామీణ అభివృద్ధిలో టిజీబి పాత్ర...**

గ్రామీణ అభివృద్ధిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముఖ్య భూమిక పోషిస్తున్నదని

రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. గ్రామీణ ప్రజలు ముఖ్యంగా రైతులకు గ్రామీణ బ్యాంక్ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కరీంనగర్ రీజియన్ పరిధిలో 59 శాఖల ద్వారా బ్యాంక్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు.డిపాజిట్ల సేకరణ,రుణాల మంజూరులో తమ బ్యాంక్ పారదర్శకంగా పనిచేస్తుందని చెప్పారు.

**బ్యాంక్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.**

ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీనియర్ మేనేజర్(ఆపరేషన్స్) కందుల సుబ్బారావు, సీనియర్ మేనేజర్ బిజినెస్ కే వంశీకృష్ణ,

నోడల్ ఆఫీసర్ జి మౌనిక, చీఫ్ మేనేజర్ జలంధర్ రెడ్డి, రమణారెడ్డి, మేనేజర్లు కొండపలకల వేణుమాధవ్,

ఎం ప్రవీణ్ రెడ్డి వివిధ బ్యాంక్ శాఖల మేనేజర్లు, రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ల నమోదుకు 4.43 లక్షల దరఖాస్తులే

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువు దగ్గర పడుతున్నా ప్రజల నుంచి స్పందన నామమాత్రంగానే వస్తోంది. ప్రధానంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6కు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయనే రాష్ట్ర ఎన్నికల అధికారుల అంచనాలు తారుమారయ్యాయి. 'సర్' సర్వేలో భాగంగా చిరునామాలో లేకపోవడం, శాశ్వతంగా వలస వెళ్లడం, మృతి చెందడం, డూప్లికేట్ (ఏఎస్‌డీడీ) కింది రాష్ట్రంలో మొత్తం 73.39 లక్షల ఓట్లను తొలగించారు. ఇందులో చాలా వరకు ఎలాంటి విచారణ లేకుండా ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చి ఓట్లను తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. రాజకీయ పార్టీలు కూడా అంత మొత్తంలో ఓట్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తంచేశాయి. ఇలాంటి సందర్భాల్లో మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల నుంచి ఫారం-6 రూపంలో పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని భావించినా క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. వాస్తవంగా ఈ నెల 7 వరకు మాత్రమే ఫారాలు-6, 7, 8 దరఖాస్తులు ఇవ్వడానికి అవకాశం ఉంది. గాంధీ జయంతి, ఆదివారం సెలవు రోజులు పోను మిగిలిన మూడు, నాలుగు రోజుల్లో పెద్ద మొత్తంలో దరఖాస్తులు వస్తాయనే అంచనాల్లో అధికారులున్నారు.ప్రధానంగా ఫారం-6కు గురువారం వరకు 4.43 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వాస్తవానికి ఫారం-6 ద్వారా పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని రాజకీయ పార్టీలు, ఎన్నికల అధికారుల అంచనా వేశారు. కానీ, ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదు. ఫారం-6 పత్రాలను ఎన్నికల అధికారులు అందుబాటులో ఉంచకపోవడం కూడా అందుకు కారణమనే ఆరోపణలున్నాయి. 'బీఎల్‌వోల వద్దకు వెళ్లి ఫారం-6 పత్రాలు అడిగితే తమ వద్ద లేవని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదులో ఇబ్బందులు వస్తుండడంతో కొత్తగా ఓటరు నమోదుకు ఆసక్తి చూపడం చూపడం లేదని' వివిధ పార్టీలు ఆరోపిస్తున్నాయి.ఫారం-7 ద్వారా 28,753 దరఖాస్తులు వచ్చాయి. ముసాయిదా జాబితాలో ఉన్న ఏ ఓటరు మీదనైనా అనుమానాలు ఉంటే తొలగించడానికి ఫారం-7 ద్వారా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఫారం-8 ద్వారా 3.35 లక్షల దరఖాస్తులను ఎన్నికల అధికారులు స్వీకరించారు. చిరునామా మార్పు, పేరులో సవరణ వంటి వాటికి ఈ పత్రం ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

# పాలేరు నియోజకవర్గంలో విద్యుత్ వ్యవస్థకు భారీ బలం.. రూ.205 కోట్ల పనులు

**విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారంపై ప్రత్యేక దృష్టి.. డివిజన్, విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల ప్రారంభం**



విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ప్రారంభోత్సవానికి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం, పెన్ పవర్, అక్టోబర్ 1:** ఖమ్మం: పాలేరు నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడంతో పాటు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు నియోజకవర్గ పరిధిలో రూ.205 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్ వద్ద తరుణీ హట్ ప్రాంగణంలో టీజీఎన్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టీఎస్, సీపీ సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్ ఫీడర్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గత రెండేళ్లలో పాలేరు నియోజకవర్గంలో 632 కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో మరో నాలుగు సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**గృహజ్యోతికి రూ.40.19 కోట్ల రాయితీ**

పాలేరు నియోజకవర్గంలోని గృహజ్యోతి లబ్ధిదారులకు గత రెండేళ్లలో రూ.40.19 కోట్ల విద్యుత్ సబ్సిడీ అందించినట్లు మంత్రి వివరించారు. మోడల్ సోలార్ గ్రామం పథకంలో భాగంగా నేలకొండపల్లి మండలం చెరువుమాదారంలో 1,350 మంది గృహ వినియోగదారులకు రూ.15.66 కోట్ల వ్యయంతో 2,709 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ పలకల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రైతులకు సౌర విద్యుత్ సౌకర్యాలను అందించేందుకు రూ.31.08 కోట్లతో వివిధ పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యుత్ అంతరాయాలు

ఏర్పడిన సమయంలో అత్యవసరంగా స్పందించి సరఫరాను పునరుద్ధరించేందుకు విద్యుత్ అంబులెన్స్, ఈఆర్టీ వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, టీజీఎన్పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్ రావు, ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, డీఈ నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిషోర్ నాయక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ 'పాన్ ఇండియా' రాజకీయాలకు సినిమా ఫార్ములా సరిపోతుందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** వెండితెరపై ఒక ఆలోచన మెరిస్తే చాలు... 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'పుష్ప'ల రూపంలో సరిహద్దులు చెరిగిపోతాయి. భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకుడు బ్రహ్మరథం పడతాడు. కేరళలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరిగ్గా ఇదే పాయింట్‌ను ప్రస్తావించారు. "తెలుగు సినిమా ప్రపంచ స్థాయికి వెళ్లగా లేనిది... తెలుగు రాజకీయ పార్టీ దేశవ్యాప్తంగా ఎందుకు విస్తరించకూడదు?" అన్న ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ.. జాతీయ రాజకీయ విశ్లేషకుల్లోనూ తీవ్ర చర్చకు దారితీశాయి. వినడానికి ఈ ఆలోచన ఎంత ఆకర్షణీయంగా ఉందో... ఆచరణలో అంతటి క్లిష్టమైన సవాలును మోసుకొచ్చింది. ఎందుకంటే సినిమా ప్రపంచానికి, రాజకీయం చేసే మైదానానికి నడుమ కొండంత వ్యత్యాసం ఉంది. సినిమా అంటే ఒక రెండున్నర గంటల మాయాజాలం. థియేటర్ చీకట్లో కూర్చున్న ప్రేక్షకుడు కథలోని ఎమోషన్‌కు కనెక్ట్ అయితే చాలు.. దాన్ని గుండెల్లో పెట్టుకుంటాడు. కానీ రాజకీయమనేది రెండున్నర గంటల వినోదం కాదు... అది కోట్ల మంది ప్రజల ఐదు సంవత్సరాల భవిష్యత్తు, వారి జీవిత పోరాటం..ఒక ప్రాంతీయ పార్టీగా పుట్టి తెలంగాణ స్వీయ ఆత్మగౌరవ పోరాటమే ఊపిరిగా ఎదిగిన టీఆర్ఎస్... ఒక్కసారిగా బీఆర్ఎస్‌గా మారి 'పాన్ ఇండియా' జెండా ఎగరేయాలనుకొని చేసిన ప్రయోగం ఘోరంగా విఫలమై తొలి ప్రయత్నంలోనే ఓడిపోయింది. పెద్ద సాహసం ఫ్లాప్ అయ్యింది. కేవలం బ్రాండింగ్ మారిస్తేనో.. ఆకర్షణీయమైన నినాదాలు ఇస్తేనో రాజకీయాల్లో నెగ్గుకురావడం సాధ్యం కాదు. స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహన, అక్కడి సామాజిక సమీకరణాలను అర్థం చేసుకునే ప్రాంతీయ నాయకత్వం, రాత్రింబవళ్లు ప్రజల్లో ఉండే బలమైన కేడర్ లేకపోతే ఏ జాతీయ జెండా అయినా నేలకొరగక తప్పదు.
తెలంగాణ ప్రజలతో ఉన్న భావోద్వేగ బంధం, మహారాష్ట్రనో లేదా మరే ఇతర రాష్ట్ర ప్రజలతోనో రాత్రికి రాత్రే ఏర్పడదు. సినిమాకు ఒక 'హీరో' ఉంటే సరిపోతుందేమో కానీ రాజకీయాల్లో ప్రతి రాష్ట్రానికీ ఒక ప్రత్యేకమైన కథ.. అక్కడ గెలిచే స్థానిక కథానాయకుడు వేరే ఉంటాడు. అయితే కేటీఆర్ ఆశయాన్ని

పూర్తిగా తప్పుపట్టలేం. తెలుగు నాయకత్వం దేశ రాజకీయాలను శాసించాలన్న తపన, తెలంగాణ సంక్షేమ నమూనాను దేశమంతటా విస్తరించాలన్న ఆలోచన గొప్పదే. కానీ సమస్య ఆ ఆలోచనలో లేదు... దాన్ని నేలపైకి తెచ్చిన విధానంలోనే ఉంది. పాన్ ఇండియా సినిమా ఫార్ములాను రాజకీయాలకు ఆపాదించడం ఒక ఆసక్తికరమైన రాజకీయ ప్రయోగమే కావచ్చు. కానీ కేవలం 'పాన్ ఇండియా' అనే మెరుపు పదం ఒక పార్టీని జాతీయ శక్తిగా మార్చలేదు. ప్రజల నమ్మకం, బలమైన సంస్థాగత పునాది ఉన్నప్పుడే ఏ పార్టీ అయినా నిజమైన జాతీయ శక్తిగా ఎదుగుతుంది. సినిమా రీలు తిరిగినంత సులభంగా రాజకీయాల్లో గెలుపు చక్రం తిరగదనేదే ఈ ప్రయోగం నేర్పిన పాఠం..

# ఖైరతాబాద్ టికెట్ అడిగే హక్కు నాకుంది.. బీజేపీ సీనియర్ నేత కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖైరతాబాద్ టికెట్ అడిగే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. పార్టీ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టాలన్నది నిర్ణయిస్తుందని, తాను మాత్రం టికెట్ ఆశిస్తున్నానని చెప్పారు. దానం నాగేందర్ పార్టీ మారి కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలోనే ఆయన ఎమ్మెల్యే పదవి రద్దు కావాల్సిందని చింతల అన్నారు. దానం అనర్హత కోసం బీజేపీ న్యాయపోరాటం చేసిందని తెలిపారు. హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులోనూ పోరాడామని చెప్పారు. తమ ప్రయత్నాల ఫలితంగానే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందని పేర్కొన్నారు. దానం నాగేందర్ ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ టికెట్‌పై 2023లో ఎమ్మెల్యేగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు ఆయనను అనర్హుడిగా ప్రకటించింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. ఇదే సమయంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికపై బీజేపీలో టికెట్ ఆశిస్తున్న నేతల సంఖ్య పెరుగుతోంది. చింతల రామచంద్రారెడ్డి గతంలో ఖైరతాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహించారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు టికెట్ రేసుపై ఆసక్తిని పెంచాయి.

అయితే అభ్యర్థి ఎంపికపై తుది నిర్ణయం పార్టీ నాయకత్వమే తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఎనిమిది లోక్‌సభ స్థానాలు గెలిచిందని చింతల గుర్తుచేశారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధించిందన్నారు. ఖైరతాబాద్‌లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇప్పటివరకు ఖైరతాబాద్‌ను వదిలి ఎక్కడికీ వెళ్లలేదని, పార్టీ అవకాశం ఇస్తే బరిలోకి దిగుతానని చెప్పారు.

## సాయి తేజ ర్యాగింగ్ మృతి కేసులో ఎన్‌హెచ్ఆర్‌సీ సమన్లు

**ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి అక్టోబర్ 28న హాజరు కావాలని ఆదేశం**






NATIONAL HUMAN RIGHTS COMMISSION
MANAV ADHIKAR BHAWAN BLOCK-C, GPO COMPLEX, INA, NEW DELHI- 110023
Fax No.: 011-24651332 Website: www.nhrc.nic.in
(Law Division)
Case No.- 69/36/2/2026

Date : 30/09/2026

To,
THE PRINCIPAL SECRETARY
Department of Higher Education, Telangana Secretariat 5th Floor, Burgula Rama Krishna Rao Bhavan, NH 44
HYDERABAD TELANGANA
Email- splcs-edu@telangana.gov.in,prlsecyedu@telangana.gov.in

Sir/ Madam,

The case No. 69/36/2/2026 in respect of SABAVATH KALYAN, was placed before the Commission on 30/09/2026. Upon perusing the same, the Commission directed as follows:

The Commission received a complaint on 25/09/2025 about ragging in Hyderabad, Telangana. Upon pursuing the same the Commission directed as follows:

The complaint concerns the tragic suicide of Mr. Sai Teja, a Scheduled Tribe (ST) B.Tech student at Siddhartha Engineering College, Hyderabad, who was subjected to severe ragging and harassment by senior students in a private hostel. Before his death, he recorded a selfie video narrating his ordeal. The complaint highlights the failure of the college administration to enforce anti-ragging laws and UGC guidelines, amounting to a violation of the constitutional rights to life, dignity, and education. The complainant urges the NHRC to take suo-moto cognizance, seek reports from authorities, initiate strict criminal action against the accused, ensure justice and compensation for the victim's family, and recommend preventive measures.

The Commission vide proceedings dated 23/04/2026 directed to transmit a copy of the complaint to the Principal Secretary, Department of Higher Education, Telangana, through online mode, to ensure the needful action and submit the action taken report to the Commission within four weeks. However, even after lapse of more than four months, there has been no response or intervention from the concerned authorities.

In such compelling circumstances, the Commission has no other option left, except to invoke Section 13 of Protection of Human Rights Act, 1993, and directs its Registry to issue Conditional Summons to the Principal Secretary, Department of Higher Education, Telangana, to appear in person or through a duly authorized representative, who is well versed with the facts of the case on 28.10.2026 at 1400 hrs., in its office at Manav Adhikar Bhawan, C-Block, GPO Complex, INA, New Delhi-110023 along with requisite reports as directed.

However, if the requisite reports received in the Commission one week prior to the scheduled date then personal appearance of the above mentioned authorities, shall be dispensed with.

Furthermore, a copy of this proceeding be transmitted to the Chief Secretary, Govt. of Telangana, for information and necessary action.

List the matter thereafter.

2. This is for your information and further necessary action.

Your's faithfully
Sd/-
Atul Kumar
ASSISTANT REGISTRAR (LAW)
M-5Section
Ph. No. 011-24663287

CC to
THE CHIEF SECRETARY
TELANAGANA SECRETARIATE, 5TH FLOOR, BURGULA RAMA KRISHNA RAO BHAVAN, NH 44, HILL FORT, ADARSH NAGAR
TELANGANA
Email- cs@telangana.gov.in

Complainant Details
Case No. 69/36/2/2026
SABAVATH KALYAN
RANGA REDDY,
RANGA REDDY , TELANGANA
509358
Email- sabavathsaab@gmail.com , Mob No- 9014322572

Atul Kumar
ASSISTANT REGISTRAR (LAW)
M-5 Section
Ph. No. 011-24663287

**హైదరాబాద్ పెన్ పవర్, అక్టోబర్ 1:** హైదరాబాద్‌లోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి సాయి తేజ ర్యాగింగ్, వేధింపుల అనంతరం మృతి చెందిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కీలక చర్యలు చేపట్టింది. తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి షరతులతో కూడిన సమన్లు జారీ చేయాలని ఆదేశించింది. సాయి తేజను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్, వేధింపులకు గురిచేశారని, మృతి చెందే ముందు తనకు ఎదురైన పరిస్థితులను వివరిస్తూ స్వీయచిత్రీకరణ వీడియోను నమోదు చేసినట్లు ఢిల్లీ విశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర విద్యార్థి సభావట్ కళ్యాణ్ కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం ర్యాగింగ్ నిరోధక నిబంధనలు, విశ్వవిద్యాలయ మంజూరీ సంఘం మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైందని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ విషయంపై చర్యల నివేదిక సమర్పించాలని గతంలో కమిషన్ ఆదేశించినప్పటికీ, నాలుగు నెలలకు పైగా గడిచినా సంబంధిత అధికారుల నుంచి స్పందన రాలేదని కమిషన్ పేర్కొంది. ఈ నేపథ్యంలో మానవ హక్కుల పరిరక్షణ చట్టం––1993లోని 13వ సెక్షన్ కింద చర్యలు చేపట్టిన కమిషన్, తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి 2026 అక్టోబర్ 28న మధ్యాహ్నం 2 గంటలకు న్యూఢిల్లీలోని మానవ హక్కుల భవన్‌లో కమిషన్ ఎదుట హాజరై, కేసుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వుల ప్రతిని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపింది. ఈ కేసు జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసు నంబర్ 69/36/2/2026గా నమోదైంది. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిరోధక నిబంధనలను కఠినంగా అమలు చేసి విద్యార్థుల భద్రతను నిర్ధారించాలని ఫిర్యాదుదారు కోరుతున్నారు.

## డాక్టర్ జగదీష్ బాబు సంస్మరణ సభ పాల్గొన్న గోంగూర వెంకటేశ్వర్లు



సంస్కార సభకు హాజరైన ప్రతినిధులు డాక్టర్లు



జగదీష్ సంస్కరణ సభక సభలో నివాళులర్పిస్తున్న గోంగూర డాక్టర్ వెంకటేశ్వర్లు నరసింహులు హనుమంతు

**ఖమ్మం, పెన్ పవర్, అక్టోబర్ 1 :** ఖమ్మంలోని భక్త రామదాస కళాక్షేత్రంలో డాక్టర్ జగదీష్ బాబు సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, సన్నిహితులు డాక్టర్ జగదీష్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ జగదీష్ బాబు సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, వైద్య రంగంలో ఆయన చేసిన కృషి, ప్రజల పట్ల ఆయన చూపిన సేవాభావం ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. "డాక్టర్ జగదీష్ బాబు భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన అందించిన సేవలు, ఆయన చూపిన మానవతా విలువలు సమాజంలో ఎప్పటికీ నిలిచిపోతాయి. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి" అని పలువురు వక్తలు అన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, వైద్యులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు తదితరులు పాల్గొని డాక్టర్ జగదీష్ బాబుకు ఘనంగా నివాళులర్పించారు.

## ఓట్ చోరీకి బీజేపీ నేతలు పాల్పడుతున్నారు దానం నాగేందర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోకపోతే , ఎన్నికల కమిషన్ కార్యాలయంతో పాటు హైదరాబాద్ నగరం తగలబడి పోతుందని మాజీ మంత్రి దానం నాగేందర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ అధికారులు బిజెపి తో అనుబంధంగా పని చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హిమాయత్ నగర్ డివిజన్ లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవంలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ... కేవలం హిమాయత్ నగర్ డివిజన్ లోనే 20 వేల ఓట్ల వరకు తొలగించారని... బిజెపి నాయకులు ఢిల్లీ కేంద్రంగా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి ఓటును కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని దానం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటాలు ఉధృతంగా ఉంటాయని దానం స్పష్టం చేశారు.

# పదోసారి ఎన్నికలకు దానం...

**హైదరాబాద్, అక్టోబరు 1, పెన్ పవర్:** ఖైరతాబాద్ నియోజకవర్గానికి బై ఎలక్షన్ (ఉపఎన్నిక) అనివార్యం కానుంది. శాసనసభ్యుడు దానం నాగేందర్పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించబోనంటూ ఆయన స్వయంగా ప్రకటించారు. దీంతో ఆరు నెలల్లోపు బై ఎలక్షన్ నిర్వహించనున్నారు.నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో హైకోర్టు తీర్పు కారణంగా దానంకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కోర్టు తీర్పు అనంతరం దానం నాగేందర్ ఈ పరిస్థితిని చాలా చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ఖైరతాబాద్‌కు బై ఎలక్షన్ వస్తే తానే బరిలో ఉంటానంటూ చెప్పారు.2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, 2024 మార్చిలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. అనంతరం సికింద్రాబాద్ లోక్సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. హస్తం పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ శాసనసభ్యులు స్పీకర్‌ను రెండేళ్ల క్రితమే కోరిన విషయం తెలిసిందే.ఎంపీగా పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ బీ-ఫారం ఇచ్చినందువల్ల అనర్హత వేటు పడుతుందని దానం నాగేందర్ అనుకున్నారు. కోర్టు అనర్హత వేటు వేసినప్పటికీ అందుకు సిద్ధంగా ఉండాలన్న వ్యూహంతోనే ఆయన గుంభనంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఖైరతాబాద్‌కు ఒకవేళ బై ఎలక్షన్ వస్తే దానం నాగేందర్ పోటీ చేస్తే ఆయన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడం ఇది పదోసారి అవుతుంది.దానంపై అనర్హత వేటు పడటంతో తెలంగాణ భవన్ వద్ద భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) నేతలు శుక్రవారం సంబురాలు చేసుకున్నారు. తమ పోరాటం ఫలించిందని, ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ రాజకీయాలకు ఇది చెంపపెట్టు అని ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి అన్నారు.దానం నాగేందర్‌పై అనర్హత వేటు ప్రజాస్వామ్య విజయమని బీజేపీ తెలంగాణ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఓటర్ల నమ్మకాన్ని కాదంటే తగిన ఫలితం ఎదురవుతుందని వివరించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం చేసిన పోరాటం ఫలించింది అని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.దానం నాగేందర్పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టివేసిన విషయం తెలిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించగా, దానంపై హైకోర్టు శుక్రవారం అనర్హత వేటు వేసింది. ఈ మేరకు దానంపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ వెలువరించిన తీర్పులను రద్దు చేస్తూ హైకోర్టు 91 పేజీల తీర్పు వెలువరించింది. స్పీకర్ తీర్పును రద్దు చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లను అనుమతించింది. 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచి అనర్హత అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది.బీఆర్ఎస్ సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. దానంపై అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలంది. ఈ ఉత్తర్వుల కాపీని స్పీకర్ సెక్రటరీకి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

# శభాష్ మచార్...
# పైలెట్ కు మోడీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1, పెన్ పవర్:** దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. విమానం గాల్లో ఉండగానే కో-పైలట్ చేతిలో కత్తిపోటుకు గురైన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచార్ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. తీవ్రంగా గాయపడినప్పటికీ పరిస్థితిని అదుపులో ఉంచుతూ విమానంలోని 174 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు కీలకంగా వ్యవహరించారుఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. గురువారం ఉదయం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పంచుకున్న ప్రధాని.. కెప్టెన్ స్మిత్ మచార్‌ను హీరోగా అభివర్ణించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో తీవ్రంగా గాయపడినా, ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ఆయన చూపిన ధైర్యం, అచంచలమైన సంకల్పం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయన శౌర్యం వందలాది ప్రాణాలను కాపాడి, పెద్ద విషాదాన్ని నివారించిందని అన్నారు. కెప్టెన్ మచార్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ కూడా కెప్టెన్ మచార్ సాహసాన్ని ప్రశంసించారు. కత్తిపోటుకు గురై తీవ్రంగా గాయపడినప్పటికీ దాడి చేసిన వ్యక్తిని ప్రతిఘటించి, కాక్‌పిట్ తలుపు తెరిచేందుకు సహకరించారని తెలిపారు. అనంతరం ప్రయాణికులు, సిబ్బంది కలిసి దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో గగనతలంలో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఈ ఘటనలో 174 మంది ప్రాణాలను కాపాడిన కెప్టెన్ మచార్ నిజమైన హీరో అని కొనియాడారు

**అసలేం జరిగిందంటే**

మధ్యప్రాచ్యంలో మరోసారి తీవ్ర కలకలం రేపిన ఒక ప్రధాన వైమానిక భద్రతా ఘటనలో 174 మంది ప్రయాణికుల ప్రాణాలు దక్కాయి. దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానం 1073 పై జరిగిన దాడి, దానికి ఒక భారతీయ పైలట్ ఎదురొడ్డి నిలిచిన తీరు అంతర్జాతీయ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. విమానం గాల్లో ఉండగా కోపైలట్ దాడికి పాల్పడగా, తీవ్ర గాయాలైనప్పటికీ పైలట్ చూపిన తెగింపు వల్లే విమానంలోని ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు.

అంతర్జాతీయ మీడియా , ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. విమానంలోని కాక్‌పిట్‌లో ఉన్న భారతీయ కెప్టెన్ స్మిత్ మచ్చార్ పై ఒక దుండగుడు అకస్మాత్తుగా చాకుతో దాడి చేశాడు. కెప్టెన్ స్మిత్‌ను తీవ్రంగా పొడవడంతో ఆయన రక్తసిక్తమయ్యారు. అయితే, ఎంతో సమయస్ఫూర్తి, ప్రాణాల కంటే ప్రయాణికుల భద్రతే ముఖ్యం అనుకున్న ఆయన తీవ్ర గాయాలతోనే కాక్‌పిట్ తలుపులను అన్‌లాక్ చేయడంలో విజయం సాధించారు. కాక్‌పిట్ డోర్ తెరుచుకోవడంతో వెంటనే అప్రమత్తమైన ఇజ్రాయెల్ ప్రయాణికులు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కి చెందిన విమాన సిబ్బంది కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లారు. తీవ్రమైన ఘర్షణ అనంతరం ఆ దుండగుడిని లొంగదీసుకుని, హ్యాండ్‌కఫ్ చేసి బంధించారు. విమానాన్ని సురక్షితంగా సమీప విమానాశ్రయంలో ల్యాండింగ్ చేయడంతో ప్రయాణికులు, సిబ్బంది అందరూ హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ కెప్టెన్ స్మిత్ మచ్చార్‌ను రియల్ హీరోగా కొనియాడింది. భారతీయుడు, ఇజ్రాయెలీ, ఎమిరాటీ.. ఇలా వేర్వేరు దేశాలకు చెందిన వ్యక్తులు ఐక్యంగా నిలబడి ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు 174 మంది ప్రాణాలను కాపాడాయి. తీవ్రంగా గాయపడిన కెప్టెన్ స్మిత్ మచ్చార్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం అని ఇజ్రాయెల్ ప్రకటించింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ విమానయాన భద్రతా సంస్థలు మరియు వివిధ దేశాల ప్రభుత్వాలు ఆయన చూపిన ధైర్యసాహసాలను, సమయస్ఫూర్తిని ప్రశంసిస్తున్నాయి. వివిధ దేశాల మధ్య ఉన్న సహకారం, విమాన సిబ్బంది సమర్థతకు ఈ ఘటన ఒక నిదర్శనంగా నిలిచింది.

# ఢిల్లీలో ఏఐ ట్రాకింగ్ ట్రాఫిక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 1, పెన్ పవర్:** ల్లీలో ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా మార్చేందుకు కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌ను ఢిల్లీ పోలీసులు అమలు చేయనున్నారు. ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లోగా ×మీా పరిధిలోకి తీసుకురానున్నారు. ఆ తర్వాత ఐదేళ్లపాటు ఆపరేషన్, మెయింటెనెన్స్ కొనసాగనుంది.ఈ వ్యవస్థలో ఏఐ ఆధారిత అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్, రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారం, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవస్థలు అందుబాటులోకి రానున్నాయి. ట్రాఫిక్ పరిస్థితులకు అనుగుణంగా సిగ్నల్ టైమింగ్‌లు వాటంతట అవే మారుతాయి. మొదటి ఫేజ్‌లో ఏడాది కాలంలో 5 కారిడార్లలో 250 స్మార్ట్ సిగ్నల్స్, ప్రధాన కమాండ్ సెంటర్ ఏర్పాటవుతుంది.ఫేజ్ 2లో ఆరునెలల్లో 7 కారిడార్లలో 222 స్మార్ట్ సిగ్నల్స్, డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటవుతుంది. మూడో ఫేజ్‌లో ఆరునెలల్లో 30 కారిడార్లలో 620 స్మార్ట్ సిగ్నల్స్ ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ కమిషనర్ నేతృత్వంలోని మూడు కమిటీలు పరిశీలిస్తాయి.అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం కల్పించనున్నారు. ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలను రియల్‌టైమ్‌లో గుర్తించి వేగంగా స్పందించేలా వ్యవస్థను రూపొందించనున్నారు. రాంగ్ రూట్, స్పీడింగ్, రెడ్‌లైట్ జంపింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలు, ఇల్లీగల్ పార్కింగ్, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ వాడకం వంటి ఉల్లంఘనలను టెక్నాలజీ సాయంతో గుర్తించేలా ఉంటుంది. ఏఐ అనలిటిక్స్ ద్వారా దొంగిలించిన, బ్లాక్‌లిస్ట్ చేసిన వాహనాలు, రిపీట్ ఉల్లంఘనలు కూడా గుర్తించబడతాయి.వేరియబుల్ మెసేజ్ సైన్ బోర్డులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కమ్యూటర్లకు రద్దీ, డైవర్షన్‌లు, పార్కింగ్ సమాచారం అందిస్తారు. ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, సెక్యూర్ డేటా సెంటర్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ వ్యవస్థ ఏర్పాటు కానుంది. దీనికి సీ-డ్యాక్ సాంకేతిక సహకారం అందిస్తుంది.ఢిల్లీలో సుమారు 71 లక్షల యాక్టివ్ రిజిస్టర్డ్ వాహనాలు ఉన్నాయి. రోడ్డు మౌలిక సదుపాయాల విస్తరణ కంటే వాహనాల పెరుగుదల ఎక్కువగా ఉండటంతో ఈ అధునాతన వ్యవస్థ ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రోడ్ సేఫ్టీని గణనీయంగా మెరుగుపరచాలని ప్రభుత్వం భావిస్తోంది.

# పాత బస్తీలో చారిత్రక బావికి ప్రాణం పోస్తున్న హైడ్రా




**హైదరాబాద్, అక్టోబరు 01: పెన్ పవర్:** చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన హైదరాబాద్‌లో ఏ ప్రాంతానికి వెళ్లినా చారిత్రక నేపథ్యం ఉంటుంది. ఇక పాత బస్తీ గురించి ప్రత్యేకంగా చెప్పాలా.. అడుగడుగునా చారిత్రక సాక్ష్యాలు ఎన్నో.. అదే కోవకు వస్తుంది శివరాంపల్లిలోని బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు. ఈ చెరువుకు 356 ఏళ్ల చరిత్ర ఉంటే.. ఆ చెరువు కింది భాగంలో 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ప్రత్యేకమైన చారిత్రక నేపథ్యం ఉంది. ఇప్పటికే చెరువును పునరుద్ధరించి పాతబస్తీకి మణిహారంగా అందించిన హైడ్రా ఇప్పుడు ఆ చెరువు కింద ఉన్న ఊట బావికి కూడా జీవం పోయాలని నిర్ణయించింది. 1.50 ఎకరాల విస్తీర్ణంలోని ఈ చారిత్రక బౌలి పునరుద్ధరణను వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాలను సమన్వయం చేసే కార్యక్రమంగా హైడ్రా భావించింది. నిర్లక్ష్యానికి గురైన చారిత్రక ఆస్తిని తిరిగి ప్రజలకు అందివ్వడం.. పర్యావరణానికి ఉపయోగపడేలా చూడడమే ఈ బావి పునరుద్ధరణ ముఖ్య ఉద్దేశం. నగర చారిత్రక జల నిర్వహణ పద్ధతులను పౌరులు, విద్యార్థులు, భవిష్యత్ తరాలు తెలుసుకుని, అర్థం చేసుకునే అవకాశాన్ని హైడ్రా కల్పిస్తోంది. ఇటీవలే పనులు మొదలయ్యాయి. రెండు మూడు నెలల్లో ఈ పనులు పూర్తయి.. ఊటబావిలోకి పుష్కలంగా నీరు రానుంది.

**ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు..**

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారు బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును మార్చి నెల 8వ తేదీన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అప్పుడే ఈ చెరువుకు ఆనుకుని ఉన్న చారిత్రక బావి విషయాన్ని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారి దృష్టికి తీసుకెళ్లారు. వెనువెంటనే అభివృద్ధికి అడుగులు పడ్డాయి. చెరువు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన విమోస్ టెక్నోక్రాట్స్ సంస్థనే ఇప్పుడు చెరువు కింద ఉన్న చారిత్రక బావి పునర్నిర్మాణాన్ని కూడా చేపట్టింది. నిజాంల కాలంలో పాలకులకు ఔషధ గుణాలున్న తాగునీరందించిన చెరువుతో పాటు కిందన ఉన్న ఊట బావి కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా చరిత్రను తవ్వితీసిన విషయం అందరికీ విధితమే. 100 ఎకరాల మేర విస్తరించి ఉన్న ఈ చెరువు కబ్జాలకు గురైంది. చివరకు 4 ఎకరాలకు పరిమితమైంది. హెచ్ ఎం డీ ఏ లెక్కల ప్రకారం 17 ఎకరాలు కగా ఆ మేరకు ఆక్రమణలను తొలగించి చెరువుకు హైడ్రా జీవం పోసింది. మట్టితో నింపేసి లే ఔట్‌గా మార్చిన తరుణంలో.. కబ్జాలను తొలగించి చెరువును తవ్వి తీసింది. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఇప్పుడు ఊట బావిని కూడా పునరుద్ధరిస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టి, ఒండ్రుమట్టి (స్లష్), దట్టమైన పిచ్చి మొక్కలతో నీటిని నిల్వ చేసే సామర్థ్యం కోల్పోయిన ఊట బావిని తవ్వి చరిత్రకు జీవం పోస్తోంది హైడ్రా.

చరిత్రం ఎంతో ఘనం.. హైడ్రాతో భావి తరాలకది సజీవం చారిత్రక నగరంలో ఎన్నో పురాతన బావిలున్నాయి. ఒక్కో బావిది ఒక్కో చరిత్ర అయితే బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు కింద ఉన్న బావికి కూడా చాలా పేరుంది. ఈ ఊట బావిలో నీరు ఔషధ గుణాలుండేవని.. నిజాం పాలకులు ఆ నీటినే తాగేవారని చెబుతుంటారు. బుమ్-రుక్న్-ఉద్-దౌలా సరస్సు కేవలం ఒక జలవనరు మాత్రమే కాదు.. నగర ప్రజల వారసత్వ సంపద. మూడవ నిజాం సికందర్ జా పాలనా కాలంలో.. సుమారు 1770 ప్రాంతంలో ఈ సరస్సును నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఆ కాలంలో ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్-ఉద్-దౌలా పేరుమీదుగా ఈ సరస్సుకు పేరు వచ్చినట్లు చారిత్రక సమాచారం. దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సరస్సు కట్ట, పరిసరాల్లోని ఔషధ మొక్కల ద్వారా నీరు సహజంగా వడపోతకు గురై బౌలిలోకి చేరేదని, అక్కడి నీరు స్వచ్ఛతతో పాటు ఔషధ గుణాలకు కూడా విలువైనదిగా భావించేవారని చెబుతారు. ఔషధ గుణాలున్న ఈ నీటిని ఎడ్ల బండ్ల ద్వారా సుదూర ప్రాంతాలకు తరలించేవారని, చివరకు లండన్ వరకు కూడా ఈ నీటికి సంబంధించిన ప్రయాణం జరిగినట్లు కథనాలు ఉన్నాయి. చెరువులో ఔషధ గుణాలున్న చెట్ల కొమ్మలు, బెరడలు, పూలు వేసి.. ఉంచడం. చెరువు కింద ఉన్న ఊట బావిలోకి వచ్చిన ఆ నీటిలో ఔషధ గుణాలుండేవని చరిత్ర చెబుతోంది. బుమ్ - రుక్న్-ఉద్-దౌలా చెరువు, ఔషధ మొక్కలు, పురాతన బౌలి.. ఇవన్నీ కలిసి హైదరాబాద్‌లో నీటి సంరక్షణ, సహజ వడపోత, ప్రకృతి ఆధారిత వైద్య విధానాలపై ఉన్న సంప్రదాయ జ్ఞానానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తాయి. బుమ్-రుక్న్-ఉద్-దౌలా వారసత్వాన్ని పరిరక్షించడం అంటే కేవలం ఒక సరస్సును కాపాడటమే కాదు.. నీరు, ప్రకృతి, వైద్యం, నిజాం రాజవంశ చరిత్రతో ముడిపడిన శతాబ్దాల నాటి వారసత్వాన్ని పరిరక్షించడంగా హైడ్రా బావిస్తోంది.

# నాని చేస్తున్నది సరైందేనా?!

**హైదరాబాద్, అక్టోబరు 1, పెన్ పవర్:**
నాని ప్యారడైజ్ సినిమాకు రిలీజ్ తర్వాత నెగిటివ్ టాక్ వచ్చింది. రివ్యూల్లోనూ తక్కువ రేటింగ్స్ కనిపించాయి. సోషల్ మీడియాలో కూడా సినిమాపై నెగిటివిటీ కనిపించింది. అయితే సినిమాకు ఉన్న బజ్ కారణంగా మంచి ఓపెనింగ్స్ రావడంతో పాటు, మొదటి రెండు మూడు రోజుల్లో మంచి ఫుట్‌ఫాల్స్ కూడా కనిపించాయి. నాని కూడా ప్రేక్షకుల అభిప్రాయాలను గౌరవిస్తూనే, సినిమాకు వస్తున్న ఫుట్‌ఫాల్స్ గురించి మాట్లాడాడు. రిలీజ్ తర్వాత ప్రెస్ మీట్‌లో ప్రేక్షకుల రెస్పాన్స్‌ను తీసుకున్నామని, మెల్లగా ఆడియన్స్ సినిమాను చూడటం మొదలుపెడుతున్నారని, ఆదరిస్తున్నారని చెప్పాడు.ఇదే సమయంలో నాని పోస్ట్-రిలీజ్ ప్రమోషన్స్‌ను కూడా కొనసాగిస్తున్నాడు. దర్శకుడితో ఇంటర్వ్యూ చేయడం, థియేటర్ విజిట్ చేయడం, డిస్ట్రిబ్యూటర్‌తో కలిసి సినిమా ఫుట్‌ఫాల్స్ గురించి మాట్లాడాడు. ఈ రోజు మేడారం వెళ్లారు. అయితే వీటిపైనా సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. 'ఫ్లాప్ సినిమాకు ఇంత పబ్లిసిటీ ఎందుకు?' అనే కామెంట్స్ వస్తున్నాయి.కానీ ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. హిట్ సినిమాకు పెద్దగా ప్రమోషన్ అవసరం లేదు. ప్రేక్షకుల మౌత్ టాక్, హౌస్‌ఫుల్స్, సోషల్ మీడియా చర్చ.. ఇవే సినిమాను ముందుకు తీసుకెళ్తాయి. కానీ టాక్ మిశ్రమంగా ఉన్నప్పుడు లేదా నెగిటివ్‌గా ఉన్నప్పుడు సినిమాను థియేటర్లలో నిలబెట్టేందుకు మేకర్స్ చేసే ప్రయత్నమే పోస్ట్-రిలీజ్ ప్రమోషన్స్.'సినిమా బాలేదు' అని చెప్పి పక్కకు తప్పుకోవడం ఒక మార్గం. కానీ తన సినిమాను చివరి వరకు ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు హీరో ముందుకు వచ్చి ప్రమోట్ చేయడం కూడా బాధ్యతలో భాగమే. సినిమా బాగుందా? బాలేదా? అనేది ప్రేక్షకుల నిర్ణయం. కానీ సినిమాను ప్రమోట్ చేయడం మేకర్స్ బాధ్యత.అందుకే నాని చేస్తున్న ఈ ప్రయత్నాన్ని కేవలం ఫ్లాప్ సినిమాకు పబ్లిసిటీ గా చూడాల్సిన అవసరం లేదు. సినిమాపై ఉన్న నెగిటివ్ టాక్‌ను మార్చాలని కాకుండా, ఇంకా థియేటర్లలో ఉన్న సినిమాను మరింత మంది ప్రేక్షకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంగా చూడాలి. టాక్ ఎలా ఉన్నా.. సినిమా థియేటర్లలో ఉన్నంతకాలం దాన్ని ప్రమోట్ చేయడం మేకర్స్ బాధ్యతే. ఆ బాధ్యతను నాని తీసుకోవడంలో తప్పేమీ లేదు.

# గాంధీ జయంతి నుంచి వారం పాటు ఉద్యమం

**న్యూఢిల్లీ, అక్టోబరు 1, పెన్ పవర్:**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఎన్నికల సంఘం వ్యవహారశైలికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేసేందుకు విపక్ష కూటమి ఐక్య కార్యాచరణను ప్రకటించింది. ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సహా కూటమి అగ్రనేతలు నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను వెల్లడించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.అక్టోబర్ 2 గాంధీ జయంతి నుంచి అక్టోబర్ 8 వరకు దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు సేవ్ డెమోక్రసీ పేరిట నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నట్లు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాల్లో భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని, ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరితో కలిసి ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయానికి భారీ నిరసన ర్యాలీ చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం అక్టోబర్ రెండో వారంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అపాయింట్‌మెంట్ కోరి, రాజ్యాంగబద్ధ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా తన గుప్పిట్లోకి తీసుకుంటోందో వివరిస్తూ వినతిపత్రం అందజేయనున్నట్లు ఖర్గే వెల్లడించారు.ఎన్నికల వ్యవస్థలో జరుగుతోన్న ఓటు చోరీ వ్యవహారంపై సుప్రీంకోర్టులోని కేసులను వేగవంతం చేయాలని కోరడంతో పాటు, అక్టోబర్, నవంబర్ నెలల్లో దేశవ్యాప్తంగా 5 భారీ బహిరంగ సభలను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధినేత తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎన్నికల కమిషన్‌లోని కొందరు అధికారులను కీలుబొమ్మలుగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసిన వారిని తప్పకుండా శిక్షించేలా చూస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేస్తూ.. దేశంలో ఎన్నికలను కొల్లగొడుతున్నారనే వాస్తవాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ప్రతిపక్షం విజయవంతమైందని, ముఖ్యంగా యువతలో ఈ అన్యాయాన్ని ఎదిరించే చైతన్యం పెరిగిందని పేర్కొన్నారు.మరోవైపు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెచ్చరించారు. ఎన్నికల సంఘం పరిధిలో ఎస్ఐఆర్ అమలు, ఫామ్-6 మార్పులు, ఓటర్ల జాబితాల తొలగింపు, సాఫ్ట్‌వేర్ కేంద్రీకరణ వంటి కీలక నిర్ణయాలపై విచారణ చేయాలనిఅంటున్నారు. ఎన్నికల సంఘం విశ్వసనీయత కోల్పోయిందని, రాజ్యాంగ పరిరక్షణ కోసం క్షేత్రస్థాయి నుంచి న్యాయస్థానాల వరకు రాజీలేని పోరాటం సాగిస్తామని ఇండీ కూటమి ప్రకటించింది.

# యూపీలో ఎస్పీ రథయాత్ర...

**న్యూఢిల్లీ, అక్టోబరు 1, పెన్ పవర్:**
ఎన్నికలంటే అన్ని పార్టీలూ ఏదో ఒక యాత్ర చేపడతాయి. అది పాదయాత్రా? బస్సు యాత్రా? రథ యాత్రా? ఇలా రకరకాల యాత్రలను నిర్వహిస్తూ, ప్రజలకు దగ్గరవ్వడానికి ప్రయత్నాలు చేస్తారు. ఇది కలిసొస్తుంది కూడా. చాలా మంది నేతలు ఈ యాత్రలతో అత్యంత కీలకమైన పదవులను పొందగలిగారు కూడా.ఇప్పుడు ఇదే కోవలో సమాజ్ వాదీ పార్టీ అధినేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడా వచ్చి చేరారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, లక్నో నుంచి రాయ్‌బరేలీ వరకు ఫ్రణూ రథ యాత్ర' ప్రచారాన్ని ప్రారంభించారు. 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం చేపట్టిన ఈ యాత్రలో భాగంగా, పార్టీ కార్యకర్తలతో కూడిన ఎరుపు రంగు బస్సులు గురువారం రాష్ట్ర రాజధాని నుంచి బయలుదేరాయి. వెనుకబడిన వర్గాలు, దళితులు మరియు మైనారిటీల (పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్) కూటమిపై దృష్టి సారిస్తూ, మధ్య ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ చేపట్టిన విస్తృత ప్రచారంలో భాగంగా ఈ ఫ్రణూ రథ' యాత్రను నిర్వహిస్తున్నారు.దీనిని అఖిలేష్ యాదవ్ ప్రగతిశీల, సానుకూల దృక్పథం కలిగిన కూటమిగా అభివర్ణించారు.ఏ వర్గాలనైతే దృష్టిలో పెట్టుకొని అఖిలేష్ రథయాత్రను ప్రారంభించారో, అవే వర్గాలు గత ఎన్నికల్లో బీజేపీకి గంపగుత్తగా మద్దతిచ్చాయి. అందులో కొన్ని ఎంఐఎంకి మద్దతిచ్చాయి. ఈ సారి వాటిని చీల్చాలని అఖిలేష్ ఓ వ్యూహం కూడా వేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ రథ యాత్రకు అఖిలేష్ అచ్చు అలాంటి పేరే పెట్టారు కూడా. పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్ అని రథయాత్ర పేరు.అంతేకాకుండా ఒక్క రథయాత్రతో మూడు లక్ష్యాలను సాధించాలని అఖిలేష్ లక్ష్యంగా పెట్టుకున్నారు. కుల ప్రాతిపదికన ప్రజలను సమీకరించడం, ప్రెషర్ పాలిటిక్స్ ను తెరపైకి తేవడం రెండోది, ఎన్నికల కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం. ఈ మూడు లక్ష్యాల కోసం ఈ యాత్రను చేపడుతున్నారు.రాహుల్ గాంధీ పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీకి అఖిలేష్ ఫ్రణూ రథం' రాకపై వివిధ రాజకీయ విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, లోక్‌సభ ఎన్నికల మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'ఇండియా' కూటమి పటిష్టంగా కొనసాగుతుందని అఖిలేష్ యాదవ్ స్పష్టం చేస్తున్నారు.

ఈ కూటమిలో సీట్ల పంపకాలకు సంబంధించి ఇరు పార్టీల నాయకులు ప్రకటనలు చేస్తున్నారు.రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ ఎంపీ అయినప్పటికీ, 1999 నుండి కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని నిరంతరాయంగా తన ఆధీనంలో ఉంచుకుంటూ వస్తోందన్న విషయాన్ని గమనించాలి. అయితే, ఆ ప్రాంతంలో పార్టీకి ఒక్క అసెంబ్లీ స్థానం కూడా లేదు. రాయ్‌బరేలీలో మొత్తం ఆరు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి; 2022 అసెంబ్లీ ఎన్నికల్లో వీటిలో నాలుగింటిని ఎస్పీ గెలుచుకోగా, రెండింటిని బీజేపీ గెలుచుకుంది. ఈ సారి రాయ్ బరేలీపై కూడా అఖిలేష్ కన్నేశారు.

# 'రాజమండ్రి సిటీ' రాజకీయం మంచి హాటే... !



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజమండ్రి సిటీ (రాజమహేంద్రవరం అర్బన్) నియోజకవర్గ రాజకీయం ప్రస్తుతం అధికార కూటమి ఆధిపత్యంతో స్థిరంగా సాగుతున్నా.. వైసీపీ నేత, మాజీ ఎంపీ భరత్ కూడా అదే రేంజ్‌లో పాలిటిక్స్ చేస్తున్నారు. ఈ నియోజకవర్గం.. టీడీపీకి బలమైన కంచుకోట. కూటమి బలం విషయానికి వస్తే.. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు): 2024 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. అదే ఎన్నికల్లో ఎంపీ నుంచి ఎమ్మెల్యే స్థాయికి దిగి పోటీ చేసిన మార్గాని భరత్ రామ్ 71,404 ఓట్ల భారీ తేడాతో ఓడిపోయారు.

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రస్తుతం నియోజకవర్గంలో 'మన వార్డులో -- మన ఆదిరెడ్డి' అనే వినూత్న కార్యక్రమంతో నిరంతరం ప్రజల్లో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నాయకులను కలుసుకుంటు న్నారు. కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇక, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి ప్రభావం కూడా నియోజకవర్గంపై బాగానే ఉందని అంటున్నారు. రాజమండ్రి లోక్‌సభ స్థానం నుండి బీజేపీ తరపున గెలిచిన దగ్గుబాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు.అభివృద్ధి పనుల విషయానికి వస్తే.. 2027లో రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గం లో ఘాట్ల ఆధునీకరణ, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నిధుల కేటాయింపు కూడా ముమ్మరంగానే సాగుతోంది. నగరంలో దాదాపు రూ. 350 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, ఇటీవల ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అదనపు భవనాలకు నిధులు కేటాయించారు. ఇవన్నీ.. ఎమ్మెల్యే వాసు నేతృత్వంలోనే జరుగుతున్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు.మరోవైపు త్వరలోనే జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వ్యవహారం కూడా కీలకంగా మారింది. రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల చుట్టూ టీడీపీ వర్సెస్ వైసీపీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేసి "గ్రేటర్ రాజమండ్రి" ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై హైకోర్టులో ఉన్న వివాదాల కారణంగా గత కొంతకాలంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. దీనిపై తుది తీర్పు కోసం రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి.అంతర్గత రాజకీయ సమీకరణాల విషయానికి వస్తే.. మేయర్ సీటు కోసం పోటీ నెలకొంది. ఈ సీటును దక్కించుకు నేందుకు కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, బీజేపీల మధ్య అంతర్గత చర్చలు కొనసాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే.. పోటీ గట్టిగా నడుస్తున్నాయి. మరోవైపు జనసేన స్థానిక శ్రేణుల్లో కొంత సమన్వయ లోపం చర్చనీ యాంశంగా మారింది. ఇక, వైసీపీ విషయానికి వస్తే.. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ఎంపీ/ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మళ్లీ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. కానీ, కూటమి వేవ్‌తో పాటు ఆదిరెడ్డి కుటుంబానికి ఉన్న స్థానిక పట్టు ముందు ప్రస్తుతం ప్రతిపక్షం డిఫెన్స్‌లో పడిందని విశ్లేషకులు చెబుతున్నారు.

# జగన్ పులివెందులకు బాబు పవన్...అందుకేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ సొంత ఇలాకా పులివెందుల అన్నది తెలిసిందే. ఆయన తండ్రి కాలం నుంచి అక్కడ రాజకీయ కోటను నిర్మించుకుని వరసబెట్టి ప్రతీ ఎన్నికల్లోనూ గెలుస్తూ వస్తున్నారు. అలాంటి పులివెందులకు ఇపుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలసికట్టుగా వస్తున్నారు. ఈ నెల 5న పులివెందులలో జరిగే అధికారిక కార్యక్రమాలలో వారు పాల్గొంటారు అని అంటున్నారు. దాంతో అక్టోబర్ 5న ఏపీ మొత్తం పులివెందుల వైపు చూసే అవకాశం ఉంది. అలా ఓవర్ టూ పులివెందులగా ఆ రోజు కొన్ని గంటల పాటు మీడియా మొత్తం ఫోకస్ చేయనుంది.



**రాజకీయంగా చర్చ :**

నిజానికి అధికార పార్టీ పెద్దలు ఎక్కడికి అయినా వెళ్లవచ్చు. అయితే ప్రత్యేకించి కొన్ని ప్రాంతాలకు వెళ్ళినపుడు అక్కడ పొలిటికల్ వైబ్రేషన్స్ వేరేగా ఉంటాయి. అందుకే అంతటి చర్చకు ఆస్కారం ఏర్పడుతుంది. విషాయానికి వస్తే అక్టోబర్ 5వ తేదీన వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో బబు పవన్ పర్యటించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో బాబు పవన్ కలిసి పర్యటించనుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ విషయం రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే అధికారిక కార్యక్రమాల్లోనే వారు పాల్గొంటారు అని అంటున్నారు.

**అభివృద్ధికి శ్రీకారం :**

ఇక పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం పార్నపల్లె సమీపంలో సుమారు 480 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన భారీ తాగునీటి ప్రాజెక్టు జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధారని చంద్రబాబు పవన్ కలిసి ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా ఏడు మండలాల్లోని సుమారు 5.5 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందనుంది. అదే విధంగా పులివెందుల పరిధిలోని అర్హులైన పేద ప్రజలకు శాశ్వత ఇళ్ల పట్టాలను ఈ ఇద్దరు నేతలు పంపిణీ చేయనున్నారు. పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు మౌలిక వసతుల పనులకు సైతం శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం ఈ పర్యటనలో భాగంగా కూటమి ప్రభుత్వం తరఫున ఒక భారీ బహిరంగ సభను కూడా నిర్వహించేందుకు అధికారులు స్థానిక కూటమి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. మరి ఈ సభలో బాబు పవన్ ఏమి మాట్లాడుతారు అన్నదే ఉత్కంఠను రేపుతోంది.

**స్థానిక ఎమ్మెల్యేగా :**

జగన్ మూడు సార్లు పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. అలాగే ఒకసారి ముఖ్యమంత్రిగా రెండు సార్లు ప్రతిపక్ష నేతగా ఉన్నారు. గతంలో విపక్ష నేతగా అసెంబ్లీకి హాజరైన జగన్ ఈసారి మాత్రం అసలు వెళ్లడం లేదు, దాంతో స్థానిక ఎమ్మెల్యేగా జగన్ గురించి కూటమి పెద్దలు ఏమి మాట్లాడుతారు అన్నది కూడా చర్చగా ఉంది. అసెంబ్లీకి స్థానిక ఎమ్మెల్యే రావడం లేదన్న అంశం ప్రస్తావిస్తే కనుక అది రాజకీయంగా కాక పుట్టించే చాన్స్ ఉంది. నిజానికి ఎమ్మెల్యేగా పులివెందుల అభివృద్ధి విషయంలో జగన్ ఏమి చేశారు, కూటమి ప్రభుత్వం ఏమి చేసింది అన్నది కూడా ఈ ఇద్దరు నేతలు వివరించే చాన్స్ ఉంది. మొత్తానికి బాబు జగన్ కలిసి పులివెందుల రావడం అన్నది రాజకీయంగా చర్చకు తావు ఇస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పులివెందుల మున్సిపాలిటీ, అలాగే జెడ్పీటీసీలు ఎంపీపీలు కూడా గెలుచుకోవాలని కూటమి పక్కగా టార్గెట్ చేస్తోంది.

# వైసీపీ ఎంపీ: మాస్ పాలిటిక్స్ చేయాల్సిందే... !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో రాజకీయం అంటే.. ఊర మాస్! ఈ మాట నాయకులే చెబుతున్నారు. క్లాస్ పాలిటిక్స్ ఇక్కడ నడిచే పరిస్థితి లేదు. బహుశ ఈ విషయం ఇంకా వైసీపీ ఎంపీగా ఉన్న తిరుపతి నేత.. గురుమూర్తికి తెలిసినట్టుగా లేదు. ఆయన రెండోసారి విజయం దక్కించుకున్నాక కూడా ఇంకా క్లాస్ పాలిటిక్స్‌కే మొగ్గు చూపుతున్నారు. దీంతో ఆయన పెద్దగా పుంజుకుంటున్నట్టు కనిపించడం లేదన్నది పార్టీలో జరుగుతున్న చర్చ. గతంలో జగన్ కు ఫిజియోథెరపిస్ట్‌గా పనిచేసిన ఆయన, 2021 ఉపఎన్నికలో తొలిసారి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో రెండోసారి తిరుపతి ఎంపీగా విజయం సాధించారు.

నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నలు సంధించే విషయంలో గురుమూర్తి ముందున్నమాట వాస్తవం. పార్లమెంటులో తిరుపతికి సంబంధించిన పలు మౌలిక సదుపాయాల సమస్యలపై వందకు పైగా ప్రశ్నలు సంధించారు. రైల్వే, రోడ్డు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు కూడా ఉన్నాయి. అదేసమయంలో తిరుపతిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థను అమరావతికి తరలించాలనే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ, తిరుపతిలోనే 15 ఎకరాల శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు ఆయన ప్రయత్నిస్తున్నారు.ఇక, తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వివాదంపై వైసీపీ తరపున ఎంపీ గట్టిగా వాయిస్ వినిపించారు.కానీ, ఇవేవీ పెద్దగా ఆయనకు పేరు తీసుకురావడం లేదు. రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయినప్పటికీ, తిరుపతి రీజియన్‌లో పార్టీని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. జగన్ కు నమ్మకస్థుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో ముందంజలో ఉంటున్నారు. కానీ, మేజర్ పాలిటిక్స్‌విషయానికి వస్తే.. తిరుపతిలో కూటమి బలంగాఉంది. టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు రాజకీయంగా దూకుడు ప్రదర్శిస్తున్నారు.

వీరితో కంపేర్ చేసుకుంటేతిరుపతి ఎంపీగా గురుమూర్తి వెనుకబడ్డారన్నది వాస్తవం. ఈ విషయాన్ని పార్టీ నాయకు లు కూడా అధిష్టానానికి వివరిస్తున్నారు. ప్రస్తుతం మాస్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న నాయకులు మాత్రమే రాజకీయాల్లో దూకుడుగా ఉంటున్నారు. కానీ, గురుమూర్తి స్టయిల్ వేరేగా ఉంది. దీంతో తిరుపతిలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చక్రం తిప్పుతున్నామని నాయకులు అంటున్నారు. అయితే.. దీనిని కొందరు నాయకులు వ్యతిరేకిస్తున్నారు. ఇక, ఎంపీగా తనకంటే ప్రత్యేక వర్గాన్ని మెయిటెన్ చేయకపోవడం ఒకరకంగా మంచిదే అయినా.. ఫ్యూచర్ పాలిటిక్స్‌కు మాత్రం ఎంపీకి ఇబ్బందన్న చర్చ ఉంది. సో.. గురుమూర్తి మాస్ పాలిటిక్స్‌వైపు దృష్టి పెట్టాలన్నది మెజారిటీ నాయకులు కోరుతున్న మాట.

# రాజకీయాల్లో రాణించే..శాసించే.. సీన్ సాయిరెడ్డికి ఉందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి అంత సీన్ ఉందా? రాజకీయాల్లో రాణించగలరా? అసలు ఏపీ రాజకీయాలను ఇసుమంతైనా శాసించగలరా? ఇదే ప్రశ్న వినిపిస్తుంది. కేవలం సామాజికవర్గం ఒక్కటే ఉంటే సరిపోదు. ఆర్థిక పరిస్థితులు కూడా అనుకూలించవు. రాజకీయాల్లో రాణించాలంటే.. శాసించాలంటే నిరంతరం జనంలో ఉండాలి. వారికి దగ్గరవ్వాలి. కేవలం ఒక పార్టీ పెట్టి తానేదో ఏపీ ప్రజలను ఉద్ధరిస్తానని బయలుదేరితే సాయిరెడ్డిని నమ్మేదెవరు? దగ్గరకు వచ్చేదెవరు? గత కొంత కాలంగా ఆయన మీడయా సమావేశాలను చూసిన తర్వాత అర్థమయింది ఇదే. తాజాగా ఉత్తరాంధ్ర నుంచి పాదయాత్ర చేస్తానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. పాదయాత్రతో అధికారంలోకి రావడం కాని, మరొక పార్టీని దెబ్బతీయడం కాని జరిగితే ప్రతి ఒక్కరూ పాదయాత్ర చేస్తారు. మరి విజయసాయిరెడ్డి ఏం కోరుకుంటున్నారు? ఆయన రాజకీయ పార్టీ పెట్టింది ఎవరి కోసం? ఇదే రకమైన ప్రశ్నలు సోషల్ మీడియలో జోరుగా వినిపిస్తున్నాయి.

**సొంతంగా ఎదగగలరా?**

విజయసాయిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సొంతంగా రాణించేందుకు, ఒక సరికొత్త ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వైసీపీకి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆయన, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సొంతంగా నూతన రాజకీయ పార్టీని స్థాపించే పనుల్లో నిమగ్నమయ్యారు.విజయసాయిరెడ్డి తాను పెట్టబోయే కొత్త పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా తాను ఉండబోవడం లేదని, మహారాష్ట్రలో బాల్ థాకరే తరహాలో కేవలం పార్టీకి మెంటార్‌గా మాత్రమే ఉంటానని ప్రకటించారు. అలాగే తన పార్టీలో 66 శాతం అవకాశాలు 40 ఏళ్లలోపు యువతకే ఇస్తానని స్పష్టం చేశారు. దీని ద్వారా తెర వెనుక ఉండి నడిపించే వ్యూహకర్తగా రాణించాలని ఆయన భావిస్తున్నారు. ఇటు అధికార తెలుగుదేశం , అటు ప్రతిపక్ష వైసీపీ కుటుంబ పార్టీలుగా మారిపోయాయని ఆయన విమర్శిస్తున్నారు. ఈ రెండింటికీ ప్రత్యామ్నాయంగా మూడో ప్రత్యామ్నాయం శక్తిగా ఎదగాలని ఆయన రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారు.

**అనుభవం ఉన్నా.. పట్టు ఎక్కడ?**

వైఎస్ రాజశేఖర రెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇద్దరికీ అత్యంత సన్నిహితుడిగా, వైసీపీలో నంబర్-2 నాయకుడిగా తెరవెనుక రాజకీయం నడిపిన అపార అనుభవం, వ్యూహాత్మక చతురత ఆయనకు ఉన్నాయి. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతాలతో ఆయనకు ఉన్న భావోద్వేగ బంధం, అక్కడ ఆయనకున్న పట్టు కొత్త పార్టీకి బలంగా మారే అవకాశం ఉంది. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా ప్రజల ఆదాయం పెంచడం, ధరలు తగ్గించడం వంటి ఐదు సూత్రాల ఆర్థిక ఎజెండాతో ముందుకు వెళ్తున్నారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి మొదటి నుండి వైసీపీ ముద్ర ఉన్న నాయకుడు కావడం వల్ల, ఆయన కొత్త పార్టీ పెడితే అది మెజారిటీగా వైసీపీ ఓట్లను, ఆ పార్టీ అభిమానులనే చీల్చే ప్రమాదం ఉందని ఆయన అనుచరులు భావిస్తున్నారు. కానీ అది సాధ్యం అయ్యే అవకాశం లేదు. వైఎస్ షర్మిల జగన్ ఓటు బ్యాంకును చీల్చలేకపోయారన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏపీలో బలమైన పునాదులున్న కూటమి , వైసీపీలను ఎదుర్కొని క్షేత్రస్థాయిలో సొంత క్యాడర్‌ను, నమ్మకమైన నాయకత్వాన్ని నిర్మించుకోవడం అంత సులువు కాదు. మరి విజయసాయిరెడ్డి పేరులో విజయ అనే పేరు రాజకీయాల్లో కనుమరుగై చివరి పేరు మిగిలే అవకాశాలున్నాయన్న సెటైర్లు సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్నాయి.

# టీడీపీ వర్సెస్ వైసీపీ.. యుద్ధం మామూలుగా లేదుగా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, వైసీపీ సోషల్ మీడియా వేదికగా యుద్ధమే చేస్తున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే ప్రతి నియోజకవర్గంలో టీడీపీ వర్సెస్ వైసీపీ మధ్య వార్ మామూలుగా లేదు. చిత్తూరు నియోజకవర్గంలో టీడీపీ మరియు వైసీపీ మధ్య రాజకీయ విమర్శలు సోషల్ మీడియాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియోల రూపంలో తీవ్రరూపం దాల్చాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఏఐ ద్వారా వీడియోను సోషల్ మీడియాలో పోరుకు దిగాయి. చూసే వారికి ఇది కొత్త అనుభవమయినా.. రెండు పార్టీలు తగ్గడం లేదు. ఒకరిపై మరొకరు బురద జల్లుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ రకంగా ఉపయోగపడుతుంది. వ్యక్తిగత దూషణలు, విమర్శలతో ప్రజలను తమ వైపునకు మళ్లించేందుకు చేసుకునే ప్రయత్నంలో భాగంగా రెండు పార్టీలు బహిరంగంగానే ఇటువంటి విమర్శలకు దిగుతుండటంతో చిత్తూరు నియోజకవర్గంలో క్షణం.. క్షణం ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలున్నాయి. ఎవరు చెప్పేది నిజం? ఏది అవాస్తవం? అన్నది ప్రజలు వచ్చే ఎన్నికల్లో తీర్పు రూపంలో చెబుతారా? లేదా? రెండు పార్టీల వైఖరి చూసి విసుగెత్తిపోతారా? అన్నది చూడాల్సి ఉంది.

**టీడీపీ ఆరోపణలతో...**

చిత్తూరులో ఏఐ పొలిటికల్ వార్ ముదిరిందనే చెప్పాలి.వైసీపీ ఇన్‌చార్జి విజయానందరెడ్డి, ఆయన అనుచరులపై ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక, భూ దందాలు, అక్రమ లిక్కర్ వ్యాపారాలంటూ చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వర్గం వీడియోలను విడుదల చేసింది. వైసీపీ నేత , చిత్తూరు నియోజకవర్గం విజయానందరెడ్డి ఎర్రచందనం స్మగ్లర్లతో న్న అనుబంధం, అక్రమ ఇసుక తరలింపు, భూ దందాలు చేయడం వంటి వాటిపై టీడీపీ ఆరోపణలు చేసింది. ఇది స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అనుచరుల పనేనని గుర్తించి వైసీపీ నేతలు దానికి బలంగా కౌంటర్ ఇస్తున్నారు. తమ నేతను బజారుకీడ్చిన జగన్మోహన్ పై వారు కూడా వీడియోలు తీసి పోస్టు చేయడంతో ఈ వివాదం ఎందాకా వెళుతుందన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది.

**వైసీపీ స్ట్రాంగ్ కౌంటర్...**

టీడీపీ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వర్గం చేసిన ఆరోపణలకు వైసీపీ కౌంటర్ ఇచ్చింది. ఎమ్మెల్యేను టార్గెట్ చేస్తూ వైసీపీ సోషల్ మీడియా విభాగం 'బటర్ బన్ను ఎమ్మెల్యే' పేరుతో ఓ ఏఐ వీడియోను రూపొందించింది. రెండేళ్లుగా భూములు, ఇసుక, గ్రావెల్, గ్రానైట్ అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు గుప్పించింది. గురజాల జగన్మోహన్ వీడియోలతో వరస ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియోలను పోస్టు చేసింది. ఈ రెండు పార్టీల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రచారం వైరల్ గా మారింది. బహిరంగ సభలు, ప్రెస్ మీట్లను దాటి ఇరు పార్టీలు సోషల్ మీడియా వేదికగా ఏఐ టెక్నాలజీని వాడుకుంటూ వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలతో వీడియోలను వైరల్ చేస్తున్నాయి. పోలీసులు అప్రమత్తమయ్యారు. రెండు పార్టీల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకునే అవకాశముందని భావించి పోలీసులు ఈ రకమైన వీడియోలు చేసిన వారిపై చర్యలకు సిద్ధమయినట్లు తెలిసింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# భూమికి పెరుగుతున్న ముప్పు.. 9 వ్యవస్థల్లో ఇప్పటికే ఏడు కీలక పరిమితులు దాటేశాయి!

**ప్రమాదకర స్థాయికి వాతావరణ మార్పులు**
**జీవ వైవిధ్యానికి పెరుగుతున్న ముప్పు**
**పరిమితి దాటిన సముద్రాల ఆమ్లీకరణ**
**అమెజాన్ అడవులపై పెరుగుతున్న ఒత్తిడి**
**చర్యలకు ఇంకా అవకాశం ఉందన్న శాస్త్రవేత్తలు**



భూమి మనుషుల నివాసానికి అనుకూలంగా ఉండే సురక్షిత పరిమితులను వేగంగా దాటుతోంది. భూమిని నిలకడగా ఉంచే 9 కీలక వ్యవస్థల్లో ఏకంగా 7 వ్యవస్థలు ఇప్పటికే ప్రమాదకర స్థాయిని దాటినట్లు తాజా శాస్త్రీయ అధ్యయనం వెల్లడించింది. 60 మందికి పైగా శాస్త్రవేత్తలు నిర్వహించిన 2026 ప్లానెటరీ హెల్త్ చెక్‌లో ఈ విషయాలు వెల్లడయ్యాయి.వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యానికి నష్టం, భూ వినియోగంలో మార్పులు, మంచినీటి వ్యవస్థల్లో మార్పులు, నైట్రోజన్-ఫాస్ఫరస్ వంటి రసాయన చక్రాల్లో అసమతుల్యత, ప్లాస్టిక్-సింథటిక్ రసాయనాల కాలుష్యం, సముద్రాల ఆమ్లీకరణ.. ఈ ఏడు అంశాల్లో భూమి సురక్షిత పరిమితులను దాటింది. గత అంచనాలతో పోలిస్తే సముద్రాల ఆమ్లీకరణ కూడా తొలిసారి ఈ జాబితాలో చేరింది.మిగిలిన రెండు వ్యవస్థల్లో స్ట్రాటోస్పియరిక్ ఓజోన్ పొర పరిస్థితి మెరుగుపడినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే వాతావరణంలో ఉండే సూక్ష్మ కాలుష్య కణాలు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ తీవ్ర సమస్యగా ఉన్నాయి.2009లో శాస్త్రవేత్తలు 'ప్లానెటరీ బౌండరీస్' విధానాన్ని రూపొందించారు. మానవాళి సురక్షితంగా జీవించగలిగే భూమి పరిమితులను గుర్తించడం దీని ఉద్దేశం. ఈ పరిమితులను దాటడం అంటే వెంటనే విపత్తు వస్తుందని కాదు. కానీ, తిరిగి వాటిని పునరుద్ధరించడం కష్టంగా మారి దీర్ఘకాలంలో ముప్పుగా మారుతుందని అర్థం.అమెజాన్ అడవుల పరిస్థితిపైనా శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భారీగా కార్బన్‌ను నిల్వ చేసే ఈ అడవులపై ఒత్తిడి పెరుగుతుండటంతో భవిష్యత్తులో కీలక మార్పులు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. దాని ప్రభావం వాతావరణ స్థిరత్వం, ఆహారం, నీటి భద్రతపై పడొచ్చని పేర్కొన్నారు.అయితే పరిస్థితి పూర్తిగా చేయి దాటిపోలేదని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను వేగంగా తగ్గించడం, అడవులు, సముద్రాలు, మంచినీటి వ్యవస్థలను రక్షించడం ద్వారా భూమిని మళ్లీ సురక్షిత పరిమితులకు దగ్గర చేయవచ్చని నివేదిక తెలిపింది.

# అమరావతి 'ఫ్యూచర్ ప్లాన్' రివీల్ చేసిన చంద్రబాబు



ఏపీ రాజధాని అమరావతి విషయంలో సీఎం చంద్రబాబు ఎంత జాగ్రత్త తీసుకుంటున్నారో.. అందరికీ తెలిసిందే. 2015లో ప్రారంభమైన ఈ రాజధాని యజ్ఞం.. 2019-24 మధ్య వైసీపీ హయాంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నా.. ఆ తర్వాత.. మళ్లీ కూటమిగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. రాజధానిని ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. నిరంతరం పనులు అయ్యేలా చేస్తున్నారు. కేవలం పనులు మాత్రమే చేయించడం కాదు.. రాజధానిపై ప్లాన్‌లను కూడా ఎప్పటికప్పుడు మారుస్తున్నారు.
అంతర్జాతీయ విమానాశ్రయం, బుల్లెట్ రైలు వంటివి తొలి దశ అమరావతి ప్రాజెక్టు ప్రణాళికలో లేవు. కానీ, మలిదశ లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. వీటికి చోటు కల్పించారు. అలాగే ఇప్పుడు ఏఐ సిటీ పేరుతో మరో నగరాన్ని కూడా అమరావతిలో నిర్మించనున్నారు. అలాగే.. గత ప్రణాళికలో నవ నగరాలకు ప్రాధాన్యం ఇచ్చారు. వీటిలో న్యాయ నగరంతో పాటు ఐటీ నగరానికి కూడా అవకాశం ఇచ్చారు. వాటిని కొనసాగిస్తూనే ఇప్పుడు మరిన్ని నగరాలకు విస్తరించాలని ప్లాన్ చేశారు. దీనిలో ఏఐ ప్రాధాన్యం ఉంటుందన్నది చంద్రబాబు చెబుతున్న మాట.
--అమరావతి అంటే ఒక నగరం కాదు.. ఒక ప్రాంతం కూడా కాదు. అదొక ఐకాన్. ప్రపంచ దేశాలన్నీ తలతిప్పి చూసేలా అమరావతిని నిర్మిస్తున్నాం-- అని చెప్పుకొచ్చారు. ఈ మాట చెబుతున్నప్పుడు.. చంద్రబాబులో సంపూర్ణ భరోసా కనిపించడం గమనార్హం. ఒకప్పుడు ఇన్నర్ రింగ్ రోడ్డుకు మాత్రమే ప్రణాళిక ఉందని.. ఇప్పుడు అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు.. (సుమారు 600 కిలోమీటర్లు) కూడా ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. అలాగే.. నాలుగు లైన్ల రైల్వే ట్రాక్, నాలుగు లైన్ల ఎక్స్ ప్రెస్ హైవే సహా.. అధునాతన రోడ్డు కూడా అందుబాటులోకి రానుందని చెప్పారు.

**రాజధానితో మారుతున్న ముఖ చిత్రం..**

రాజధాని అమరావతిలో పనులు వడివడిగా సాగుతున్న దరిమిలా.. విజయవాడ, గుంటూరు, బాపట్ల సహా.. సమీప జిల్లాల్లో ముఖ చిత్రం కూడా
మారుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. కృష్ణానదిపై మరో రెండు వంతెనలు నిర్మించనున్నట్టు వెల్లడించారు. దీంతో విజయవాడ సహా గుంటూరుకు పర్యాటక కళ వస్తుందని.. ఆదాయం పెరుగుతుందని చెప్పారు. అమరావతి అనేది నిరంతర ప్రక్రియ అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఎప్పటికప్పుడు సింగపూర్ రాజధానిలో మార్పులు జరుగుతుంటాయని.. అలానే అమరావతిలోనూ మార్పులు జరుగుతాయని చెప్పారు.

# హెచ్-1బీ వీసా చీకటి కోణం.. 'అమెరికా డ్రీమ్' వెనుక ఐటీ నిపుణుల మూగవేదన



అమెరికాలో ఉద్యోగం.. చేతినిండా డాలర్లు.. గౌరవప్రదమైన జీవితం.. భారతదేశంలో ఉన్న ప్రతీ ఐటీ నిపుణుడి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది. ఈ కలను నిజం చేసుకునేందుకు 'హెచ్-1బీ వీసా' సాధించి అట్లాంటిక్ మహాసముద్రం దాటి అగ్రరాజ్యంలో అడుగుపెడతారు. కానీ ఆ రంగుల ప్రపంచం వెనుక దాగున్న చేదు నిజాలు, విదేశీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న మానసిక నరకం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే భారతీయులు, ఎన్నారైలపై విద్వేష వీడియోలు చేస్తూ అమెరికాలో పాపులర్ అయిన ఒక ప్రముఖ యూట్యూబర్ సారా గొంజాలెజ్ ఈ అంశంపై చేసిన సంచలన వీడియో, సోషల్ మీడియాలో దాగి ఉన్న నిజాన్ని భగ్గుమనిపించింది.

**కలల దేశంలో శ్రమ దోపిడీ..**

అమెరికా ఐటీ రంగంలో హెచ్-1బీ ఉద్యోగులను కొందరు మధ్యవర్తులు, బాడీ షాపింగ్ కన్సల్టెన్సీలు, నిర్దాక్షిణ్యమైన యజమానులు ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో ఈ ఆరోపణలు స్పష్టం చేస్తున్నాయి. అభ్యర్థులు హెచ్1బీ కోసం.. అమెరికాలో ఉండేందుకు అక్కడ జీవించేందుకు కాంప్రమైజ్ అయ్యే ఉద్యోగుల సమస్యలు ఆ యూట్యూబర్ బయటపెట్టింది. అర్హతకు తగ్గ వేతనాలు చెల్లించకపోవడం.. ప్రాజెక్టులు లేవనే నెపంతో నెలల తరబడి జీతాలు ఎగ్గొట్టడం, కనీసం ఉద్యోగం మారేందుకు ప్రయత్నిస్తే వీసా రద్దు చేస్తామని బెదిరించడం వంటి ఘోరాలు జరుగుతున్నాయని ఆమె విమర్శలు చేసింది. కొందరు యజమానులు ఉద్యోగుల వ్యక్తిగత పత్రాలు, గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్ కాగితాలను తమ వద్దే ఉంచుకుని బాండెడ్ లేబర్‌లా వాడుకుంటున్నారనే వార్తలు గుండెలను పిండేస్తున్నాయి.

**వీసా బంధీలు.. ప్రశ్నించలేని బలహీనత**

ఇక్కడ అసలు సమస్య అమెరికన్ల ఉద్యోగాలు పోతున్నాయా లేదా అనేదానికంటే విదేశాల నుంచి వచ్చిన ఒక మనిషి హక్కులు ఏ విధంగా కాలరాయబడుతున్నాయనేదే ప్రధానాంశం. హెచ్-1బీ వీసా హోల్డర్ తన ఉద్యోగాన్ని కోల్పోతే 60 రోజుల్లోగా వేరే ఉద్యోగం వెతుక్కోవాలి లేదా దేశం విడిచి వెళ్ళిపోవాలి. ఈ 'వీసా డిపెండెన్సీ' అనే కత్తి వారి మెడపై ఎప్పుడూ వేలాడుతూనే ఉంటుంది. ఈ బలహీనతనే ఆసరాగా చేసుకుని.. కొందరు కన్సల్టెంట్లు వారిని పీల్చి పిప్పి చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.. కుటుంబాలను పోషించుకోవడానికి, కష్టపడి తీసుకున్న హోమ్ లోన్లు, చదువుల రుణాలను తీర్చడానికి ఉద్యోగులు ఈ మానసిక హింసను నోరుమెదపకుండా భరిస్తున్నారని యూట్యూబర్ నిరూపించింది.

**పారదర్శకత లేని వ్యవస్థలో ప్రతిభకు చోటెక్కడ?**

మరోవైపు ప్రతిభ, నైపుణ్యానికి ప్రాధాన్యం దక్కాల్సిన చోట, ప్రాంతీయ ఆధిపత్యాలు, నెట్‌వర్కింగ్ నెపంతో జరిగే అక్రమాలు వ్యవస్థను మరింత దెబ్బతీస్తున్నాయి. అయితే నాణేనికి మరోవైపు ఎంతోమంది నిజాయితీపరులైన విదేశీ నిపుణులు అమెరికా పురోగతిలో భాగమవుతూ సక్రమంగా పన్నులు చెల్లిస్తూ గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారు. కానీ ఈ కొద్దిమంది మధ్యవర్తుల అక్రమాల వల్ల మొత్తం సమాజంపై మచ్చ పడుతోంది.

**ఇప్పుడేం కావాలి?**

ఇది కేవలం ఒక రాజకీయ లేదా ఆర్థిక అంశం కాదు.. వేల కుటుంబాల జీవితాలకు సంబంధించిన మానవీయ కోణం.. అటు అమెరికన్ ఉద్యోగుల హక్కులను కాపాడుతూనే.. ఇటు దేశం కాని దేశంలో చెమటోడ్చే విదేశీ ఉద్యోగులకు చట్టభద్రత కల్పించాల్సిన బాధ్యత అమెరికా ప్రభుత్వంపై ఉంది. ఉద్యోగుల వేతనాలపై, కన్సల్టెన్సీల ఆగడాలపై కఠిన పర్యవేక్షణ, పూర్తి పారదర్శకత వచ్చినప్పుడే అగ్రరాజ్యంపై ఐటీ నిపుణులకు ఉన్న నమ్మకం నిలబడుతుంది. ఇప్పటికైనా ఈ దోపిడీకి ముగింపు పలకాలి.

# అన్నాబత్తుని రాజకీయం.. యాంగిల్ మారుతుందా.. ?



తెనాలి మాజీ ఎమ్మెల్యే వైసీపీ సీనియర్ నాయకుడు అన్నబత్తుల శివకుమార్ రాజకీయంగా కంటే వివాదాలపరంగా ఎక్కువగా ఆయన పేరు వినిపించేలా చేసుకుంటున్నారు. తెనాలి నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన.. గత ఎన్నికల సమయంలో వివాదాస్పదమైన విషయం తెలిసింది. ఒక ఓటర్ను ఆయన చేయి చేసుకోవడం ఈ క్రమంలో వోటర్ కూడా ఈయనపై దాడి చేయడం వంటివి పెద్ద ఎత్తున వైరల్ అయి దీనిపై కేసులు కూడా నమోదు అయ్యాయి. ఇక ఇప్పుడు తాజాగా భూముల విషయంలో ఎమ్మెల్యే చేసిన వ్యవహారం వివాదంగా మారింది. ఆయనపై కేసు కూడా నమోదయింది. 1200 గజాల స్థలాన్ని తనఖా పెట్టి మూడు కోట్ల రూపాయలు రుణం పొందారు అన్నది వాస్తవమే. అయితే ఈ క్రమంలో ఆయన గతంలో అమ్మేసిన భూమిని తమ భూమిగా చూపించారు అనే ఆరోపణ ప్రస్తుతం వివాదంగా మారింది. దీనిపై సదరు సంస్థ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెనాలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే రాజకీయంగా అన్నాబత్తుని వ్యవహారం పెద్దగా చర్చనీయాంశంగా ఏమీ లేదు. ప్రస్తుతం ఆయన చాలా సైలెంట్ మోడ్ లో ఉన్నారు. తెనాలిలో కూటమి నాయకులు ముఖ్యంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, అలాగే మంత్రి నాదెండ్ల మనోహర్ రాజకీయాల ముందు అన్నా బత్తుని రాజకీయం పెద్దగా ఫలించడం లేదు.ఇక వైసిపి కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఈ నియోజకవర్గం ఉన్నప్పటికీ ఇక్కడ పెద్దగా కేడర్లో ఉత్సాహం లేదు. నియోజకవర్గంలో చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఏమీ కనిపించడం లేదు. పైగా నియోజకవర్గ స్థాయిలో బలమైన నాయకులు కూడా ముందుకు వస్తున్న పరిస్థితి లేదు. దీంతో తెనాలి నియోజకవర్గంలో ప్రస్తుతం అన్నాబత్తుని రాజకీయం సైలెంట్ మోడ్ లోనే ఉంది. వైసీపీ తరపున కార్యక్రమాలు ఏవి నడిపించడం లేదు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల విషయానికి వచ్చేసరికి ఈ నియోజకవర్గంలో జనసేన అదే విధంగా టిడిపి వర్గాల మధ్య సమన్వయం స్పష్టంగా కనిపిస్తోంది.దీంతో తెనాలి వ్యాప్తంగా కూడా అన్ని ఏకగ్రీవం చేసుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. మొత్తంగా ఈ నియోజకవర్గంలో అన్నబత్తుని రాజకీయం చర్చనీయాంశంగా మారింది ఆయన పెద్దగా దూకుడు రాజకీయాల కూడా చేయడం లేదని, పార్టీలోను యాక్టివ్ గా ఉండటం లేదని అధిష్టానం కూడా సీరియస్ అవుతోంది. మరి ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో అన్నాబత్తుని వ్యవహారం ఏ విధంగా ఉండనుంది? అనేది ఆసక్తిగా మారింది. ఏకగ్రీవాలు చేయరాదన్న జగన్ ఆలోచనను ఆయన ఏ విధంగా ముందుకు తీసుకెళతారు అనేది చూడాలి. అయితే.. ఇక్కడే మరో మాట కూడా వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల వరకు అన్నాబత్తుని రాజకీయం ఇలానే ఉంటుందని.. ఖర్చుకు ఆయన వెనుకాడుతున్నారని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# లోకల్ ఎలక్షన్స్ వాయిదా ప్రచారం.. ఈసీ సీరియస్ యాక్షన్



రాష్ట్రంలో స్థానిక ఎన్నికల చుట్టూనే చర్చ జరుగుతోంది. ఈ నెలలో స్థానిక ఎన్నికల ప్రక్రియ ఎలాగైనా మొదలుపెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉండగా, కొన్ని ఫేక్ ప్రకటనలతో ఎన్నికలు వాయిదా పడ్డాయనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. దీనిపై ఎన్నికల సంఘం సీరియస్ గా స్పందించింది. ప్రజల్లో గందరగోళం సృష్టించేలా జరుగుతున్న ప్రచారాన్ని ఖండించడమే కాకుండా, ఎన్నికల సంఘం అధికారిక చిహ్నాలను, లెడర్ హెడ్ లను దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది.రాష్ట్రంలో అన్ని స్థానిక సంస్థలకు పదవీకాలం పూర్తి కావడంతో ఈ నెలలో ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టాలని ఎన్నికల సంఘం, ప్రభుత్వం పనిచేస్తున్నాయి. ఇప్పటికే ఈ అంశంపై వివిధ అభ్యంతరాలతో కోర్టులో పిటిషన్లు వేయగా, వాటిపై కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేసిన హైకోర్టు, ఆరు నెలల్లోగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించింది. ప్రభుత్వం కూడా హైకోర్టు ఆదేశాల కోసమే ఎదురుచూస్తుండటంతో ఇప్పుడు ఎన్నికల ప్రక్రియ మరింత జోరు అందుకునే అవకాశం ఉందని అంటున్నారు.
అయితే ప్రభుత్వం, ఎన్నికల సంఘంతో సంబంధం లేకుండా ఎన్నికలు వాయిదా పడ్డాయని కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారని. గత నెల నుంచి ఈ విషయమై ప్రజలను తప్పుదారి పట్టించాలనే ఆలోచనతో కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలు ప్రచారంలోకి తేవడమే కాకుండా ఎన్నికల సంఘం అధికారిక చిహ్నాలను లెటర్ హెడ్లను వాడుకుని మీడియా ప్రతినిధులను సైతం బురిడీ కొట్టించారని చెబుతున్నారు. దీంతో ఎన్నికలు జరుగుతాయా? లేదా? అని తెలుసుకునేందుకు పలువురు ఎన్నికల సంఘం కార్యాలయానికి ఫోన్లు చేస్తున్నారు.తప్పుడు ప్రచారంతో ఫోన్ల మోత మోగిపోవడంపై ఎన్నికల సంఘం సీరియస్ అయింది. తమ లెటర్ హెడ్లను దుర్వినియోగం చేయడమే కాకుండా, తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసి తమ సమయాన్ని కూడా వృధా చేశారని, దీనివల్ల ఎన్నికల ఏర్పాట్లకు అవాంతరం ఏర్పడుతుందని భావిస్తూ పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసిందని చెబుతున్నారు. ఇక ఫేక్ ప్రచారాన్ని పసిగట్టిన పోలీసులు ఐటీ యాక్ట్ - 2000, భారతీయ న్యాయ సంహిత -2023 కింద క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సోషల్ మీడియాలో ఎన్నికలు వాయిదా పడ్డాయని ప్రచారం చేసిన వారి లింకులు సేకరిస్తున్నారని చెబుతున్నారు.మొత్తానికి ఈ వ్యవహారంతో ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపుతోందని వెల్లడైందని అంటున్నారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో అప్పీలు చేసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ విడుదలపై నిర్ణయం తీసుకోవచ్చునని అంటున్నారు. హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే విధించి, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎన్నికల నిర్వహణకు అడ్డు లేదని చెబితే 34 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహణకు సిద్ధమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. లేనిపక్షంలో పార్టీ పరంగా రిజర్వేషన్ అమలు చేయాలని అధికార కూటమి నేతలు భావిస్తున్నారని చెబుతున్నారు. ఏదిఏమైనా సుప్రీం నిర్ణయం తెలిసిన వెంటనే ఎన్నికలకు వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లుగా ప్రచారం జరుగుతోంది.

ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచీ కొనసాగుతున్న బలమైన పారిశ్రామిక వృద్ధి ధోరణిని ఆగస్టులోనూ భారత్ కొనసాగించింది. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) వృద్ధి రేటు 2026 ఆగస్టులో 8 శాతానికి వేగవంతమైంది. 2024 ఏప్రిల్ నుంచి (కొత్త ఐఐపీ సిరీస్‌కు వృద్ధి డేటా అందుబాటులో ఉన్న తొలి నెల) ఇది రెండో అత్యధిక వృద్ధి రేటు. ఈ కాలంలో అత్యధిక వృద్ధి, అంటే 8.8 శాతం, ఇటీవలే అంటే 2026 జూన్‌లో నమోదైంది. వాస్తవానికి, ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–ఆగస్టు కాలంలో ఐఐపీ వృద్ధి రేటు 6.8 శాతంగా నమోదైంది. గత రెండేళ్ల ఇదే కాలంతో పోలిస్తే ఇది వేగవంతమైనది. కొత్త సిరీస్‌లో నవీకరించిన బేస్ ఇయర్, మరిన్ని డేటా సోర్సులు, మెరుగైన పద్ధతి ఉన్నందున, ఈ వృద్ధి గణాంకాలు ప్రభుత్వ డేటా అందించగలిగినంత కచ్చితమైన సూచికగా చెప్పుకోవచ్చు. అంతేకాక, కొన్ని వ్యత్యాసాలు మినహా, ఐఐపీ డేటా, పారిశ్రామిక పనితీరును కొలిచే మరో ప్రభుత్వ సూచీ అయిన కోర్ ఇండస్ట్రీస్ సూచీ (ఐసీఐ)లో కనిపించే ధోరణులతో ఎక్కువగా సరిపోలుతోంది. ఆగస్టు నెల ఐఐపీ డేటా, ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న కొన్ని ప్రధాన బలాలను వెల్లడిస్తోంది. ఆగస్టులో తయారీ రంగం దాదాపు 9 శాతం వృద్ధిని నమోదు చేయగా, 2026 ఏప్రిల్–ఆగస్టు కాలంలో సగటు వృద్ధి రేటు 7.6 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో ఇది కేవలం 4.2 శాతంగా ఉన్నందున, ఈ వేగవంతం అవ్వడం శుభపరిణామం. ముఖ్యంగా ఉత్పత్తిదారులు పలు ఇన్‌పుట్–సంబంధిత ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ఇది మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఈ క్యాలెండర్ సంవత్సరం ప్రారంభంలో, తయారీ రంగ వృద్ధికి ఎగుమతుల్లో పెరుగుదలే ప్రధాన చోదకంగా కనిపించింది. ఆగస్టు డేటా చూపిస్తున్నదేమిటంటే, దేశీయ వినియోగంలో కోలుకోవడం ఇప్పుడు దీనికి అదనపు బలాన్ని చేకూరుస్తోంది. ఆగస్టులో వినియోగదారు మన్నికైన వస్తువుల (కన్స్యూమర్ డ్యూరబుల్స్) వృద్ధి 11.1 శాతంగా నమోదైంది. జులైలో క్షీణించిన వినియోగదారు అల్పకాలిక వస్తువుల రంగం, ఆగస్టులో రెండు శాతానికి పైగా వృద్ధితో తిరిగి సానుకూల బాటలోకి వచ్చింది.

గత ఏడాది సెప్టెంబర్ 22న, నవరాత్రుల తొలి రోజున అమల్లోకి వచ్చిన 'జీఎస్టీ 2.0' సంస్కరణల ప్రభావం ఇప్పటికే సన్నగిల్లి ఉండాలి కాబట్టి, మన్నికైన వస్తువుల ఉత్పత్తిలో ఈ పెరుగుదల, ఉత్పత్తిదారులు ముందున్న పండుగ సీజన్‌ను బలంగా అంచనా వేస్తున్నారనే విషయాన్ని సూచిస్తోంది. నాలుగు పన్ను శ్లాబులను కేవలం రెండింటికి (5 శాతం, 18 శాతం) కుదించిన ఈ సంస్కరణ, టీవీలు, ఏసీలవంటి వస్తువులపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది, వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్నునే పూర్తిగా ఎత్తివేసింది. సగటు భారతీయ కుటుంబం నెలవారీ వ్యయంలో మూడోవంతుకు సమానమైన, టాప్–30 వినియోగ వస్తువుల్లో 11 వస్తువులపై ఈ తగ్గింపు ప్రత్యక్ష ప్రభావం చూపిందని క్రిసిల్ రేటింగ్స్ అప్పట్లో అంచనా వేసింది. ఈ సుంకాల తగ్గింపు ద్వారా 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.లక్ష కోట్ల మేర అదనపు వినియోగాన్ని ఇంజెక్ట్ చేయవచ్చని, ద్రవ్యోల్బణాన్ని 40 బేసిస్ పాయింట్ల మేర తగ్గించవచ్చని బ్యాంక్ ఆఫ్ బరోడా అంచనా వేసింది. పండుగ

## బలమైన పునాది

సీజన్‌కు ముందు స్టాకింగ్ పెరగడం ద్వారా, గత ఏడాది సెప్టెంబర్‌లోనే తయారీ రంగ ఉత్పత్తి వేగవంతమైందని, వినియోగదారు మన్నికైన వస్తువుల ఉత్పత్తిలో ఒక కుదుపు కనిపించిందని ఐసీఆర్ఏ నివేదిక పేర్కొంది. జీఎస్టీ సంస్కరణ, పేరుకుపోయిన డిమాండ్, పండుగలు ముందుగానే ప్రారంభం కావడం కలిసి, 2025 సెప్టెంబర్–అక్టోబర్ కాలంలో డిమాండ్‌ను పెంచాయని, ఇది తయారీ ఉత్పత్తి వృద్ధికి దోహదపడిందని కూడా ఆ నివేదిక తెలిపింది.

ఇంతకుముందు విడుదలైన గణాంకాలను పరిశీలిస్తే కూడా ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది. మే నెలలో 5.1 శాతంగా ఉన్న ఐఐపీ వృద్ధి, జూన్‌లో 7.3 శాతానికి, ఆపై 8.8 శాతానికి చేరుకుంది. జూన్‌లో తయారీ రంగంలోని 23 పరిశ్రమల సమూహాల్లో 19 సమూహాలు సానుకూల వృద్ధిని నమోదు చేయడం, ఈ పునరుజ్జీవనం ఎంత విస్తృతంగా విస్తరించి ఉందో తెలియజేస్తుంది. విద్యుత్ ఉపకరణాలు (34 శాతం వృద్ధితో), మోటారు వాహనాలు, ఆహార ఉత్పత్తులు వంటి రంగాలు ఇందులో ప్రధాన దోహదకారులుగా నిలిచాయి. ఇంటర్మీడియట్ వస్తువుల ఉత్పత్తి 9.3 శాతం పెరగడం, దిగువస్థాయి తయారీ పరిశ్రమల నుంచి నిలకడైన డిమాండ్‌ను, మెరుగవుతున్న సరఫరా గొలుసు కార్యకలాపాలను ప్రతిబింబిస్తోంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ వృద్ధి మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. 2025 ఆగస్టులో ఐఐపీ వృద్ధి కేవలం 4 శాతమే నమోదైంది, తయారీ రంగం వృద్ధి అప్పుడు 3.8 శాతానికే పరిమితమైంది, 23 పరిశ్రమల సమూహాల్లో కేవలం 10 మాత్రమే సానుకూల వృద్ధిని నమోదు చేశాయి, వినియోగదారు అల్పకాలిక వస్తువుల రంగం 6.3 శాతం క్షీణించింది కూడా. ఈ నేపథ్యంలో చూస్తే, ఇప్పుడు కనిపిస్తున్న విస్తృత–ఆధారిత, రెండంకెల వృద్ధి నిజంగానే ఒక నాణ్యమైన మలుపుగా కనిపిస్తుంది.

అయితే, జాగ్రత్తగా ఉండాల్సిన అంశాలూ లేకపోలేదు. ఇన్‌పుట్ వ్యయాలపై ఒత్తిడి, అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి, ముఖ్యంగా అమెరికా సుంకాల బెదిరింపుల నేపథ్యంలో ఎగుమతి–ఆధారిత రంగాలపై పడే ప్రభావం వంటివి వృద్ధి నిలకడను పరీక్షించే అంశాలు. జీఎస్టీ సంస్కరణలతోపాటు, తగ్గుతున్న ప్రత్యక్ష పన్నులు, రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల కోతలు కలిసి వినియోగాన్ని మరింత ప్రోత్సహించగలవని, దీనివల్ల ఆర్థిక వ్యవస్థపై గుణక ప్రభావం ఏర్పడగలదని విశ్లేషకుల అంచనా. రిటైల్ ద్రవ్యోల్బణం 2025 జులైనాటికే ఎనిమిదేళ్ల కనిష్ఠస్థాయికి చేరుకోగా, జీఎస్టీ కోతలతో అక్టోబర్ 2025 నాటికి ద్రవ్యోల్బణం 2004 తర్వాత అత్యల్పస్థాయికి పడిపోవచ్చని అంచనాలు కూడా వచ్చాయి. పండుగ సీజన్‌లో వినియోగదారుల వ్యయం, పెట్టుబడుల ప్రవాహం, ఎగుమతుల పనితీరు –ఇవన్నీ ఈ త్రైమాసికం ఫలితాన్ని నిర్ణయిస్తాయి. అయితే ఇప్పటివరకూ లభించిన గణాంకాలను బట్టి చూస్తే, ఈ త్రైమాసికం సాపేక్షంగా మంచి ఫలితాన్నిచ్చేందుకు అవసరమైన పునాది ఇప్పటికే బలంగా వేయబడిందని చెప్పుకోవచ్చు. పారిశ్రామిక ఉత్పత్తి, వినియోగదారుల డిమాండ్, పన్ను సంస్కరణల ప్రభావం –ఈ మూడూ ఒకేసారి సానుకూల దిశలో కదులుతుండటం, భారత ఆర్థిక వ్యవస్థకు ఈ పండుగ సీజన్ నిజంగానే విశేషమైనదిగా మారే అవకాశాన్ని సూచిస్తోంది.

### పనికొచ్చే పలుకు



## ఫోన్‌లాగే మైండ్‌నూ క్లీన్ చేయండి!

ఫోన్‌లో స్టోరేజ్ నిండిపోతే ఏం చేస్తాం. అనవసరమైన యాప్‌లను డిలీట్ చేస్తాం. జంక్ ఫైల్స్ క్లియర్ చేస్తాం. కానీ మైండ్‌లో నిండిపోతున్న నెగెటివ్ థాట్స్‌ని క్లియర్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాం. ఉద్యోగం విషయంలో డెడ్‌లైన్లు మిస్ కాకుండా ప్లానర్ పెట్టుకుంటారు. జిమ్ షెడ్యూల్‌ను ఫాలో అవుతారు. డైట్ ప్లాన్‌ను పక్కాగా పాటిస్తారు. కానీ తలలో తిరుగుతున్న ఆలోచనలను మాత్రం పట్టించుకోరు. ఇది ఎంత పెద్ద కాంట్రాడిక్షన్ అంటే, ఒకవైపు లైఫ్‌ను ఆప్టిమైజ్ చేసుకుంటున్నామనుకుంటూనే, లోపల మాత్రం ఒక అన్–మోడరేటెడ్ కామెంట్ సెక్షన్‌లా బతుకుతున్నారు.

థాట్స్ కూడా ఒక "ఫీడ్"లాంటివే..

ఇన్‌స్టాగ్రామ్ లేదా యూట్యూబ్ ఫీడ్‌లో మీకు నచ్చని కంటెంట్ వస్తే ఏం చేస్తారు? "నాట్ ఇంట్రెస్టెడ్" నొక్కేస్తారు కదా. అల్గారిథమ్ నెమ్మదిగా మీకు నచ్చిన కంటెంట్‌నే చూపించడం మొదలుపెడుతుంది. మీ మైండ్ కూడా సరిగ్గా ఇలాగే పనిచేస్తుంది. ఏ ఆలోచనకు మీరు ఎక్కువ టైమిస్తారో, ఏ ఆలోచన దగ్గర ఎక్కువ ఆగుతారో, దాన్నే మీ బ్రెయిన్ "ఇంపార్టెంట్"గా ఫీలై.. మళ్లీ మళ్లీ అదే ఆలోచనలను మీ ముందుకు తెస్తుంది. అంటే, "నాకేం కాదు, నేను ఫెయిల్ అవుతాను" అన్న ఆలోచనకు మీరు పదేపదే టైమిస్తే, మీ మైండ్ నెగెటివ్ ఫీడ్‌నే ఎక్కువగా సర్వ్ చేస్తుంది. ఇక్కడే "నాట్ ఇంట్రెస్టెడ్" చెప్పాలి.

ఇక్కడ ఒక క్లారిటీ ముఖ్యం. ప్రతికూల ఆలోచనలకు చోటివ్వద్దు అంటే, "ఫేక్ పాజిటివిటీ చూపించ"మని కాదు. బాధ, కోపాన్ని ఫీలవ్వడం పర్‌ఫెక్ట్‌గా నార్మల్. ఉదాహరణకు, ఒక ఎగ్జామ్‌లో తక్కువ మార్కులు వచ్చాయనుకోండి. "ఈ సబ్జెక్ట్‌లో నేను వీక్, దీన్ని ఇంకా బాగా ప్రిపేర్ కావాలి" అని ఒక్కసారి అనుకోవడం హెల్తీ. కానీ అదే థాట్‌ను రోజుకు యాభైసార్లు రిపీట్ చేస్తూ.. "నేను వేస్ట్, నాకేం చేతకాదు" అనే స్టోరీగా మార్చుకోవడం టాక్సిక్. మొదటిది ఫీడ్‌బ్యాక్, రెండోది సెల్ఫ్–సబోటాజ్.

మీ థాట్స్‌పై మీరు ఓనర్‌షిప్ తీసుకున్నప్పుడు, అది చిన్న మార్పుగా అనిపించినా, ప్రభావం రోజువారీ జీవితంపై కనిపిస్తుంది. ఉదయం లేవగానే "ఈ రోజు కూడా బోర్ కొడుతుంది" అని అనుకుంటే, ఆ రోజంతా మీరు ప్రతీదానిలో బోరింగ్‌నే వెతుక్కుంటారు. దానికి బదులు "ఈరోజు ఏదైనా కొత్తది ట్రై చేద్దా"మనుకుంటే, చిన్న విషయాల్లోనూ ఆసక్తి దొరుకుతుంది. ఫ్రెండ్స్‌తో మాట్లాడేటప్పుడు, వర్క్‌లో ఛాలెంజెస్ ఎదుర్కొనేటప్పుడు, రిలేషన్‌షిప్స్‌లో.. ప్రతిచోటా లోపలి "సెల్ఫ్–టాక్" బిహేవియర్‌ను డిసైడ్ చేస్తుందని గమనించండి.

ఒక సింపుల్ ట్రిక్ –ఏదైనా నెగెటివ్ థాట్ వచ్చినప్పుడు, దాన్ని ఒక నోటిఫికేషన్‌లా ట్రీట్ చేయండి. నోటిఫికేషన్ వచ్చినప్పుడు మీరు వెంటనే యాక్ట్ అవ్వరు కదా, ఒక్క క్షణం చూసి, "ఇది ముఖ్యమైనదేనా?" అని డిసైడ్ చేసుకుంటారు. అలాగే ఆ థాట్‌ను కూడా ఒక్క క్షణం గమనించి, "ఇది నిజమైన సమస్యా, లేక కేవలం భయమా?" అని ప్రశ్నించుకోండి. నిజమైన సమస్య అయితే, దానిపై యాక్షన్ తీసుకోండి. కేవలం భయమైతే, దాన్ని "స్వైప్" చేసేయండి. రోజూ ఈ చిన్న అలవాటును ప్రాక్టీస్ చేస్తే, క్రమంగా మీ మైండే సార్టవుట్ చేసేస్తుంది.

చివరిగా చెప్పాలంటే, మీరు మీ ఫోన్‌ను ఎంత జాగ్రత్తగా మెయింటైన్ చేసుకుంటారో, మీ మైండ్‌ను కూడా అంతే జాగ్రత్తగా మెయింటైన్ చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే, మీ ఫోన్ స్లో అయితే రీస్టార్ట్ చేసుకోవచ్చు, కానీ మీ మైండ్ నెగెటివిటీతో నిండిపోతే, దాన్ని రీస్టార్ట్ చేసే బటన్ ఎక్కడా ఉండదు. దాన్ని మీరే, మీ చేతుల్లోనే, ప్రతిరోజూ క్లీన్ చేసుకోవాలి.

# ఆకాశ మార్గంలో.. ఆరోగ్యం!

జూన్ నెలలో ఒక రోజు.. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా మందులు నిండుకున్నాయి. సాధారణ పరిస్థితుల్లో అయితే, ఆ మందులు అక్కడికి చేరాలంటే గంటల తరబడి కొండలు, లోయలు దాటుకుంటూ ప్రయాణించాల్సిందే. అప్పటికే జ్వరంతో బాధపడుతున్న రోగులకు అది ప్రాణాంతకమే. కానీ ఆ రోజు జరిగింది వేరు. పాడేరు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రికి సమాచారం అందిన కేవలం 40 నిమిషాల్లోనే, ఆకాశం నుంచి ఒక చిన్న డ్రోన్ ఆ మందులను మోసుకొచ్చి చింతపల్లి పీహెచ్‌సీలో దించేసింది. కొండల మధ్య 'దూరం' శాపంలా వెంటాడుతున్న ఏజెన్సీ ప్రాంతంలో, ఆ రోజు ఆకాశం భూమిని ఓడించింది. అదే మార్పు ఇప్పుడక్కడ రోజువారీ జీవితాల్లో భాగమైపోయింది. ఐదునెలల గర్భిణి నవమి అలసటగా ఉన్నా చిరునవ్వు నవ్వుతూ "నడిచే బాధ తప్పింది" అంటారు. "ఇంటి నుంచి తడకకు వెళ్లాలంటే కాలినడక తప్ప మరో దారి లేదు. బస్సు కోసమో, ఆటో కోసమో ఎదురుచూడాలి, సీటు దొరుకుతుందన్న గ్యారంటీ ఉండదు" అని గుర్తుచేసుకుంటారు. అరకు మండలం గన్నెల పీహెచ్‌సీ పరిధిలో నివసించే నవమికి గతంలో రక్తపరీక్ష కోసం అరకు, పాడేరు వరకూ వెళ్లడం ఒక పెద్ద యుద్ధంలా ఉండేది. అదే గ్రామానికి చెందిన మరో గర్భిణి సావిత్రి కూడా "ఉన్న ఊళ్లోనే వైద్యపరీక్షలకు దారి దొరికింది" అని సంతోషం వ్యక్తం చేస్తారు. దీనికి కారణం –గత జనవరి నుంచి అమల్లోకి వచ్చిన మెడికల్ డ్రోన్ సేవలు. పీహెచ్‌సీల్లో సేకరించిన రక్త నమూనాలను గంటల తరబడి రోడ్డు మార్గంలో తరలించే బదులు, ఇప్పుడు డ్రోన్లు నిమిషాల్లో ల్యాబ్‌కు చేరవేస్తున్నాయి. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నాలుగు మెడికల్ డ్రోన్లతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హెల్త్‌కేర్ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ గత డిసెంబర్‌లో రెడ్ వింగ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోగా, అమెరికాకు చెందిన యూపీఎస్ ఫౌండేషన్, యూపీఎస్ ఫ్లైట్ ఫార్వర్డ్, యూపీఎస్ హెల్త్‌కేర్ సంస్థలు కూడా ఈ ప్రాజెక్టుకు మద్దతిస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో ఏడాదిన్నరపాటు ఇలాంటి సేవలు అందించిన అనుభవం రెడ్ వింగ్‌కు ఇప్పటికే ఉంది. ముఖ్య విషయమేంటంటే.. సేవలన్నీ పూర్తిగా ఉచితం!

పీహెచ్‌సీ నుంచి వచ్చిన రక్త నమూనాను డ్రోన్ హబ్ వద్ద 'రన్నర్లు' అందుకుని సమీపంలోని ల్యాబ్‌కు చేరుస్తారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ఫలితాలను మళ్లీ డ్రోన్ ద్వారానే పీహెచ్‌సీకి పంపిస్తారు. అరకు వ్యాలీకి 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న గన్నెల పీహెచ్‌సీపై ఏకంగా 116 గిరిజన గ్రామాలు ఆధారపడి ఉండగా, కొన్ని గ్రామాల నుంచి ఇక్కడికి చేరుకోవాలంటేనే 60 కిలోమీటర్ల వరకూ ప్రయాణించాల్సి ఉంటుంది. ఇంతకుముందు గిరిశిఖర గ్రామాలకు ఆరోగ్య సిబ్బంది కాలినడకన వెళ్లి రక్త నమూనాలు సేకరించేవారని గన్నెల పీహెచ్‌సీ ఏఎన్ఎం సంతోషి చెబుతున్నారు. ఇప్పుడు ఆ శ్రమ తగ్గిందన్న సంతోషం ఆమె మాటల్లో వ్యక్తమైంది. గన్నెల నుంచి పాడేరుకు రోడ్డు మార్గంలో దాదాపు 70 కిలోమీటర్లు, రెండు గంటల ప్రయాణం అవసరమైతే, డ్రోన్ ద్వారా ఇదే దూరాన్ని అరగంటలో చేరవేయగలుగుతున్నారని డ్రోన్ పైలట్ ఉదయ్ కమల్ వివరించారు. దీనివల్ల రోగ నిర్ధారణ, చికిత్స వేగంగా జరుగుతున్నాయని గన్నెల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె. గౌరీ ప్రియాంక చెబుతున్నారు. "ఇంతకుముందు రోగులే



సంజీవని ఆంధ్రప్రదేశ్‌కే కాదు, యావత్ దేశానికే ఒక గేమ్ ఛేంజర్ కానుంది. గిరిజన ప్రాంతాల్లో ఏ ఒక్క గర్భిణీనీ ఇకపై డోలీలో మోసుకెళ్లాల్సిన అవసరం రాకూడదు. ప్రతి గిరిజన కుటుంబానికీ నాణ్యమైన వైద్య సేవలను ఇంటి ముంగిటకే తీసుకురావడమే మా లక్ష్యం.

-సీఎం చంద్రబాబు నాయుడు

రిపోర్టులు తీసుకువస్తే తప్ప డయాగ్నోసిస్ చేయలేకపోయేవాళ్లం, డ్రోన్ సాయంతో రిపోర్టులు రావడం మొదయ్యాక చికిత్స వేగవంతమైంది" అంటారామె. గర్భధారణ సమయంలో అవసరమయ్యే పరీక్షలకు ఇది ప్రత్యేకించి గర్భిణులకు మేలు చేస్తోందన్నది ఆమె చెబుతోన్న మాట.

ఈ మెడికల్ డ్రోన్లు కేవలం రక్త నమూనాలను తరలించడానికే పరిమితం కాదు. కొండచరియలు విరిగిపడటం, తుపాన్లవంటి ప్రకృతి విపత్తుల సమయంలో అత్యవసర మందులు, వ్యాక్సిన్లు, ఇతర వైద్య సామాగ్రిని కూడా ప్రభావిత ప్రాంతాలకు చేరవేయగలమని పాడేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీనివాసరావు వివరించారు. ఇప్పటివరకూ దాదాపు 1,800కు పైగా విమానయానాల్లో డ్రోన్లు 71 వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, 2,200కు పైగా వైద్య నమూనాలను (వీటిలో 596 సికిల్ సెల్ స్క్రీనింగ్ కోసం), మందులు, వ్యాక్సిన్లను తరలించాయి. దీని ద్వారా 9,000కు పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా, 24,500 మందికి పైగా పేషెంట్లకు ప్రయోజనం చేకూరింది. పాడేరు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిని లొత్తుగెడ్డ, తాజంగి, సుంకరమెట్ట, భీమవరం, అనంతగిరి, మించింగిపుట్టు, చింతపల్లి, అరకు ఆస్పత్రులతో ఈ డ్రోన్ నెట్‌వర్క్ అనుసంధానిస్తోంది. ఆగస్టులో సీఎం చంద్రబాబు గన్నెల పీహెచ్‌సీ నుంచి ఆర్కే నగర్ గ్రామానికి వైద్య రిపోర్టులు, వ్యాక్సిన్లు, మందులు చేరవేసేలా రెండో దశ డ్రోన్ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 25మంది స్థానిక గిరిజన యువతకు డ్రోన్ ఆపరేషన్లలో శిక్షణ ఇవ్వడం ద్వారా స్థానిక భాగస్వామ్యాన్నీ ప్రోత్సహిస్తున్నారు.

దేశవ్యాప్తంగా చూస్తే మెడికల్ డ్రోన్లకు ఇప్పటికీ ఒక ఏకీకృత జాతీయ నెట్‌వర్క్ లేదని, దేశంలో మొత్తం ఎన్ని మెడికల్ డ్రోన్లు ఉన్నాయన్న దానిపై స్పష్టమైన గణాంకాలు కూడా లేవని సీనియర్ డ్రోన్ పైలట్ ఆపరేటర్ మోహన్ కుమార్ చెబుతున్నారు. ఈశాన్య రాష్ట్రాలు, హిమాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో మాత్రమే పరిమితంగా సేవలు అందుబాటులో ఉన్నాయి. దేశవ్యాప్త అవసరంలో ఇవి కేవలం 5 శాతమేనని అంచనా. పాడేరు నుంచి విశాఖపట్నంలోని కేజీహెచ్ వరకూ డ్రోన్ సేవలను విస్తరించే ప్రణాళిక కూడా ఉందని, అయితే కేజీహెచ్ పరిధి రెడ్ జోన్ కావడంతో అదనపు అనుమతులు అవసరమని మోహన్ కుమార్ వివరించారు. ఒడిశాలోని కంధమాల్ జిల్లాలోనూ ఇలాంటి ప్రాజెక్టునే రెడ్ వింగ్ అమలు చేస్తోంది. మెడికల్ డ్రోన్లతో ఏజెన్సీలోని ప్రతి వైద్య సమస్యా పరిష్కారమైందని చెప్పలేం. రాత్రివేళ సేవలు లేకపోవడం, తీవ్ర వాతావరణ పరిస్థితుల్లో ఆగిపోవడం వంటి పరిమితులు ఇంకా ఉన్నాయి. అయినప్పటికీ, నవమి, సావిత్రిలాంటి వందలాది మంది రోగులకు కనీసం ఒక రక్త పరీక్ష కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గింది. "మొదటి ప్రెగ్నెన్సీలో చాలా ఇబ్బంది పడ్డాం. నడవడానికి, టెస్టులు చేయించుకుని రావడానికి చాలా కష్టంగా ఉండేది. ఇప్పుడు డ్రోన్ ద్వారా ఇంట్లోనే అన్నీ సౌకర్యాలు ఉన్నట్టుగా పనులు జరిగిపోతున్నాయి" అని నవమి చెప్పిన మాటలే, కొండల మధ్య నివసించే గిరిజనుల జీవితాల్లో సాంకేతికత తెచ్చిన నిశ్శబ్ద విప్లవానికి సజీవ సాక్ష్యం! ■



జీవితంలో చాలా దూరం ప్రయాణించాక, వయసు పెరిగే కొద్దీ ఒక సత్యం స్పష్టంగా బోధపడుతుంది - ప్రశాంతమైన ఇల్లు, ఆరోగ్యకరమైన శరీరం, అర్థవంతమైన పని, ప్రేమించే మనుషులే అసలైన సంపదలని. బ్యాంకు బ్యాలెన్స్ పెరిగినా మనసులో నెమ్మది లేకపోతే అదో శిక్షే. ఖరీదైన వస్తువులు క్షణికమైన సంతోషాన్నివ్వొచ్చేమో గానీ, రాత్రి ప్రశాంతంగా నిద్రపోయే భరోసా ఇవ్వలేవు. చివరికి డబ్బుతో ఇల్లు కొనగలం, కానీ మనశ్శాంతిని కొనలేం. జీవితం చివరిదశలో మిగిలేది లెక్కలు కాదు, మనతో నిలబడిన మనుషులే.

-మహాదేవ

### వింతల్లో వింతలు

## బిగ్‌ఫుట్‌లు లేవని చెప్పలేం..!



మాజీ ఎంఎల్‌బీ స్టార్ జోస్ కాన్సెకోకు కుట్ర సిద్ధాంతాల (కాన్స్పిరసీ థియరీస్) గురించి అడిగారంటే, జవాబు దాచుకోరు! 'ఆల్ ద స్మోక్' పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన, బిగ్‌ఫుట్ ఉనికిని పదికి పది మార్కులతో ఖరారు చేసేశారు. "ప్రభుత్వం దాచిపెడుతున్న తెలియని జీవజాతి ఒకటి ఉంది" అన్నారు. గ్రహాంతరవాసుల గురించి అడిగితే మాత్రం ఏకంగా "100శాతం అనంతం రెట్లు!" అంటూ, "మనకు గ్రహాంతరవాసులతో ఏదో ఒప్పందం ఉంది" అని సంచలన వ్యాఖ్య చేశారు. చంద్రుడిపై మనిషి అడుగు నకిలీదేనన్న వాదనపై మాత్రం "ఆ సైన్స్ నాకు పెద్దగా తెలియదు" అంటూ కేవలం 5 మార్కులే ఇచ్చారు. సెలబ్రిటీ డూప్‌లు నిజమేనని ఒప్పుకున్న ఆయన, ఫ్లాట్ ఎర్త్‌ను మాత్రం నమ్మనన్నారు. స్పోర్ట్స్ స్క్రిప్టెడ్ అనే వాదననూ కొట్టిపారేశారు మాజీ బేస్‌బాల్ స్టార్ జోస్.

# రోజూ ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాల్సిందే..



నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చలికాలం సీజన్ లో ఇవి మనకు మార్కెట్‌లో ఎక్కువగా దర్శనమిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అత్యధిక మొత్తంలో లభించే పండ్లలో నారింజ పండు కూడా ఒకటి. నారింజ పండ్లను అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటిని నేరుగా అలాగే తినవచ్చు. లేదా జ్యూస్ చేసి తాగవచ్చు. ఇతర పండ్లతో కలిపి సలాడ్ రూపంలోనూ తినవచ్చు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నారింజ పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కచ్చితంగా ఒక నారింజ పండును తినాలని, దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఈ పండ్లను కచ్చితంగా రోజూ తినాలని వారు చెబుతున్నారు.



**విటమిన్ సి..**

నారింజ పండ్లలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి అధికంగా లభించే పండ్లలో నారింజ పండు ముందు వరుసలో నిలుస్తుంది. ఒక మీడియం సైజు నారింజ పండును తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. విటమిన్ సి వల్ల చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

నారింజ పండ్లను తినడం వల్ల విటమిన్ బి6 అధికంగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి నారింజ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ ఒక నారింజ పండును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**డయాబెటిస్ ఉన్నవారు కూడా..**

డయాబెటిస్ ఉన్నవారు సైతం నారింజ పండ్లను తినవచ్చు. ఇందులో భయం చెందాల్సిన పనిలేదు. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది అపోహ. ఇందులో నిజం లేదు. ఎందుకంటే నారింజ పండు గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 40గా ఉంటుంది. అందువల్ల ఈ పండును తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా ఈ పండ్లను రోజూ తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. ఇక ఈ పండ్లలో సిట్రేట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కిడ్నీల్లో స్టోన్లు ఏర్పడకుండా చూస్తాయి. అందువల్ల కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే మూత్రం పీహెచ్ స్థాయిలు సరైన రీతిలో ఉంటాయి. దీని వల్ల మూత్రాశయం, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.



# రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే..
## ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

**గుండెకు చక్కని వ్యాయామం..**

స్కిప్పింగ్ ను రోజూ కనీసం 30 నిమిషాల పాటు చేస్తే ఎన్నో లాభాలు ఉంటాయని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు. అయితే స్కిప్పింగ్ అసలు అలవాటు లేని వారు రోజుకు 30 నిమిషాలు చేయడం కష్టం అవుతుంది. కనుక ముందుగా 5 నిమిషాలతో ప్రారంభించాలి. క్రమంగా ఆ సమయాన్ని పెంచుతూ పోవాలి. దీని వల్ల రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేసే సామర్థ్యం వస్తుంది. ఇలా ఈ వ్యాయామం చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. స్కిప్పింగ్ వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. దీన్ని అత్యుత్తమ, ఖర్చు లేని కార్డియో వ్యాయామంగా చెప్పవచ్చు. దీని వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా సక్రమంగా అవుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**కొవ్వు కరుగుతుంది..**

స్కిప్పింగ్ వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. కార్బన్ డయాక్సైడ్ సులభంగా బయటకు వెళ్లిపోతుంది. స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు చక్కని వ్యాయామం అవుతుంది. ముఖ్యంగా పొట్ట, తొడలు, పిరుదులకు చక్కని వ్యాయామం అవుతుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. శరీరం సన్నగా నాజూగ్గా మారుతుంది. కండరాలు దృఢంగా మారి చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. శరీరంలో శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్ధకం పోతుంది. ఈ వ్యాయామం చేయడం వల్ల శరీరం లోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. రోజూ 30 నిమి షాల పాటు స్కిప్పింగ్ చేస్తే శరీరం సుమారుగా 300 క్యాలరీల వరకు శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు.

**ఎముకల ఆరోగ్యానికి..**

స్కిప్పింగ్ చేయడం వల్ల చర్మం సైతం సురక్షితంగా ఉంటుంది. చర్మానికి రక్త సరఫరా పెరుగుతుంది. పోషకాలు లభిస్తాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. చర్మం శుభ్రంగా మారుతుంది. ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. సాధారణంగా వయస్సు మీద పడే కొద్దీ ఎముకలు బలహీనంగా మారుతాయి. దీనికి క్యాల్షియం లోపం తోడైతే ఎముకలు పెళుసుగా మారి త్వరగా విరిగిపోయేందుకు అవకాశాలు ఉంటాయి. అయితే రోజూ స్కిప్పింగ్ చేస్తే వృద్ధాప్యంలో ఎముకల సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు తమ పరిశోధనల్లో తేల్చారు. స్కిప్పింగ్ చేయడం వల్ల వృద్ధాప్యంలో ఎముకలు చాలా బలంగా మారుతాయి. ఇలా ఈ వ్యాయామం మనకు ఎంతో మేలు చేస్తుంది. కనుక రోజూ స్కిప్పింగ్ చేయడం మరిచిపోకండి.

# అధిక బరువుతో అవస్థలు పడుతున్నారా..?
## అయితే ఈ పండ్లను రోజూ తినండి, ఎంతో మేలు జరుగుతుంది..!

ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.

**బెర్రీలు, యాపిల్..**

అధిక బరువు తగ్గేందుకు గాను బెర్రీ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సైతం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అని అంటుంటారు. ఆ ప్రకారమే రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకుని అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేలా చేయడంలో యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును నియంత్రణలో ఉంచుతుంది.



**గ్రేప్ ఫ్రూట్, పుచ్చకాయలు..**

అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి గ్రేప్ ఫ్రూట్ కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. పుచ్చకాయలు మనకు కేవలం వేసవిలోనే కాదు, ప్రస్తుతం అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల పుచ్చకాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలిగి ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తినేలా చేస్తాయి. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.

**పియర్స్, కివి, అవకాడో..**

పియర్స్ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మేలు జరుగుతుంది. ఈ పండ్లు కూడా బరువును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ పండ్లలోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. రోజూ ఒక కివి పండును తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. కివి పండ్లను తింటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. రోజూ ఒక అవకాడోను తింటున్నా కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా బరువు తగ్గేందుకు కూడా దోహదం చేస్తాయి. ఇలా ఆయా రకాల పండ్లను తరచూ తింటుంటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు. ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం,

గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.

# టీమిండియాకు ఎదురుదెబ్బ.. మూడో వన్డేకు ప్రసిద్ధ్ కృష్ణ దూరం.. యువ పేసర్ కు చాన్స్!

- వెస్టిండీస్‌తో రెండో వన్డేలో తొడ కండరాల గాయంతో మైదానం వీడిన ప్రసిద్ధ్
- అతని స్థానంలో యువ పేసర్ అన్షుల్ కంబోజ్‌కు జట్టులో చోటు
- పరీక్షల కోసం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్‌కు వెళ్లనున్న ప్రసిద్ధ్
- న్యూజిలాండ్ పర్యటనకు ప్రసిద్ధ్ లభ్యతపై నెలకొన్న ఆందోళన



**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఉన్న భారత జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. కీలక పేస్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ తొడ కండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) కారణంగా మూడో వన్డేకు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ పేసర్ అన్షుల్ కంబోజ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.గువహటి వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో ఈ ఘటన చోటుచేసుకుంది. బౌలింగ్ చేస్తున్న సమయంలో ప్రసిద్ధ్ కృష్ణ అసౌకర్యంగా కనిపించాడు. తన తొలి స్పెల్‌లో నాలుగు ఓవర్లు వేసిన అతను, 31వ ఓవర్ వేసిన తర్వాత మైదానం వీడాడు. మొత్తం మీద కేవలం ఐదు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయడంతో, అతని స్థానంలో జట్టు యాజమాన్యం పార్ట్ టైమ్ బౌలర్ నమన్ ధిర్‌తో బౌలింగ్ చేయించాల్సి వచ్చింది.గాయం తీవ్రతను అంచనా వేసేందుకు ప్రసిద్ధ్ కృష్ణను బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు పంపనున్నారు. అక్కడ జరిపే స్కాన్‌ల ఆధారంగా అతను కోలుకోవడానికి ఎంత సమయం పడుతుందనే దానిపై స్పష్టత రానుంది. "ప్రసిద్ధ్ మూడో వన్డే ఆడటం లేదు. తదుపరి పరీక్షల కోసం అతను బెంగళూరు వెళతాడు. ప్రస్తుతానికి అతని స్థానంలో కంబోజ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది" అని బీసీసీఐ వర్గాలు గురువారం ఓ వార్తా సంస్థకు తెలిపాయి.అన్షుల్ కంబోజ్‌ను, ప్రస్తుతం పుదుచ్చేరిలో ఆస్ట్రేలియా 'ఏ' జట్టుతో జరుగుతున్న మ్యాచ్ నుంచి బీసీసీఐ వెనక్కి పిలిపించింది. ఆ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీసిన కంబోజ్, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం రెండు ఓవర్లు వేసిన అనంతరం, అతడికి తాజా సమాచారం అందించారు. దాంతో అతడు భారత జట్టుతో చేరేందుకు బయలుదేరాడు.

ప్రసిద్ధ్ గాయం కేవలం ఈ సిరీస్‌కే కాకుండా, త్వరలో జరగనున్న న్యూజిలాండ్ పర్యటనపైనా ఆందోళన కలిగిస్తోంది. ఆ పర్యటనలో ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఉన్న నేపథ్యంలో ప్రసిద్ధ్ వంటి కీలక

బౌలర్ లభ్యత జట్టుకు చాలా ముఖ్యం. మూడో వన్డేలో ప్రసిద్ధ్ లేకపోవడంతో, ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లలో బెంచ్‌కే పరిమితమైన సీనియర్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు లేదా ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి తుది జట్టులో చోటు దక్కే అవకాశం కనిపిస్తోంది.

# వన్డే క్రికెట్‌లో కొత్త చరిత్ర.. ప్రపంచ రికార్డు బద్దలుకొట్టిన టీమిండియా!

- వెస్టిండీస్‌తో రెండో వన్డేలో భారత్‌కు చారిత్రక విజయం
- వన్డేల్లో టీమిండియాకు ఇదే అత్యధిక స్కోరు ఛేజింగ్
- కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అజేయ డబుల్ సెంచరీ
- అతివేగంగా 300 పరుగులు చేసిన జట్టుగా ప్రపంచ రికార్డు
- దక్షిణాఫ్రికా 18 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. వెస్టిండీస్‌తో గువాహటి వేదికగా నిన్న జరిగిన రెండో వన్డేలో 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి అద్భుత విజయాన్ని అందుకుంది. వన్డే ఫార్మాట్‌లో భారత్‌కు ఇదే అతిపెద్ద విజయవంతమైన ఛేజింగ్ కావడం విశేషం.ఈ భారీ ఛేదనలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ముందుండి నడిపించాడు. కేవలం 133 బంతుల్లోనే అజేయంగా 223 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ వీరోచిత ఇన్నింగ్స్‌తో టీమిండియా 43.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని పూర్తి చేసింది.

**భారత్ మరో ప్రపంచ రికార్డు**

ఈ మ్యాచ్‌లో భారత్ మరో ప్రపంచ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో అత్యంత వేగంగా 300 పరుగుల మార్కును అందుకున్న జట్టుగా నిలిచింది. కేవలం 175 బంతుల్లోనే (30 ఓవర్లలోపు) టీమిండియా ఈ ఘనతను సాధించింది. ఇంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉండేది. 2006లో జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియాపై ఆ జట్టు 194 బంతుల్లో 300 పరుగులు చేసింది. తాజాగా ఆ రికార్డును భారత జట్టు బద్దలుకొట్టింది.

# ఇషాన్ కిషన్ ఎమోషనల్.. భారత్ తరఫున ఆడటం వేరే ఫీలింగ్!

**పతకం కోసం ఆడటం ప్రత్యేకమన్న ఇషాన్**

**శ్రీలంకపై 80 పరుగులతో మెరిసిన కిషన్**

**45 పరుగులకే శ్రీలంక ఆలౌట్**

**జట్టు అవసరాలే ముఖ్యమన్న ఇషాన్**

**శనివారం పాకిస్థాన్‌తో స్వర్ణ పోరు**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడల్లో భారత్ తరఫున ఆడటం.. అందులోనూ పతకం కోసం పోరాడటం చాలా ప్రత్యేకమైన అనుభూతినిస్తుందని వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. సాధారణ అంతర్జాతీయ మ్యాచ్‌లతో పోలిస్తే ఆసియా క్రీడల్లో కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుందని చెప్పాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో ఇషాన్ కిషన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 80 పరుగులతో రాణించి భారత్ 169 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం భారత బౌలర్లు శ్రీలంకను కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేయడంతో భారత్ ఘన విజయం సాధించింది."భారత్ కోసం ఆడుతున్నప్పుడు.. ముఖ్యంగా పతకం కోసం ఆడుతున్నప్పుడు మనసులో ఏదో ప్రత్యేకమైన భావన ఉంటుంది. ఇక్కడ బీసీసీఐ కోసం కాదు.. మొత్తం దేశం కోసం ఆడుతున్నామనే ఫీలింగ్ వస్తుంది. చుట్టూ భారత జెండాలు కనిపించడం, అభిమానులు పెద్ద సంఖ్యలో మద్దతు ఇవ్వడం ఆ అనుభూతిని మరింత పెంచుతుంది. బయటకు చూపించకపోయినా లోపల మాత్రం కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుంది" అని ఇషాన్ చెప్పాడు. పగుళ్లు కనిపించే పిచ్‌పై బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదని ఇషాన్ తెలిపాడు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం 150 పరుగులు చేస్తే సురక్షితంగా ఉంటామని ముందే అంచనా వేసినట్లు చెప్పాడు. ఒక బ్యాటర్ క్రీజులో కుదురుకుంటే చివరి వరకు ఉండి భారీ స్కోరు చేయాలన్నది జట్టు ప్రణాళికగా ఉందని వివరించాడు."ఇలాంటి పిచ్‌లపై వ్యక్తిగత లక్ష్యాల కంటే జట్టు అవసరాలే ముఖ్యం. పరిస్థితిని గమనిస్తూ చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి" అని పేర్కొన్నాడు.ఇక శనివారం పాకిస్థాన్‌తో జరగనున్న స్వర్ణ పతక పోరుపై కూడా ఇషాన్ స్పందించాడు. మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచించకుండా ప్రశాంతంగా ఉండాలని, ఆ క్షణాలను ఆస్వాదిస్తూ ఆడాలని జట్టు భావిస్తోందన్నాడు.

జపాన్‌లో లభించిన ఆతిథ్యంపై ఇషాన్ ప్రశంసలు కురిపించాడు. భాష సమస్య ఉన్నప్పటికీ స్థానికులు ఎంతో సహాయం చేశారని చెప్పాడు. భారత అభిమానులు ఎక్కడికి వెళ్లినా మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గెలిచినా ఓడినా తమకు అండగా ఉంటున్న అభిమానులకు ఎప్పటికీ కృతజ్ఞతలు చెబుతామని అన్నాడు.

# విరహంలో నవనీతం.. అదొక్కటే తపన!



సాంప్రదాయక అందంతో ఆకట్టుకుంటున్న సీరత్ కపూర్



సోషల్ మీడియా సంచలనం, ప్రముఖ నటి అవ్‌నీత్ కౌర్ మరోసారి తన అద్భుతమైన ఫ్యాషన్ లుక్‌తో అభిమానులను కట్టిపడేశారు. ప్రస్తుతం లండన్‌లో ఉన్న ఈ బ్యూటీ తన స్టైలిష్ అప్పియరెన్స్‌తో గ్లోబల్ లెవెల్‌లో ట్రెండ్ సెట్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను పరిచయం చేస్తూ యువతను ఆకట్టుకునే అవ్‌నీత్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. -రెడ్ కార్పెట్ రెడీ- అనే క్యాప్షన్‌తో నవ్‌నీత్ పోస్ట్ చేసిన ఫోటోలు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రసిద్ధ ఫోటోగ్రాఫర్ రోహిత్ యూకే కెమెరాలో బంధించిన ఈ ఫొటోల్లో యంగ్ బ్యూటీ ఎంతో గ్లామరస్‌గా కనిపిస్తున్నారు. అద్భుతమైన డిజైన్ కలిగిన ఎర్రటి గౌన్‌లో రాజసంలా మెరుస్తూ.. అందరి దృష్టిని తన వైపునకు తిప్పుకున్నారు. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, ఫాలోవర్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఆమెను -లాల్ పారీ-, -రెడ్ వెల్వెట్ గర్ల్- అంటూ ఎంతో ప్రేమగా కొనియాడుతున్నారు. --ఈ స్థాయి అందం చూడటానికి రెండు కళ్లూ చాలవు-- అంటూ, కొందరైతే --ఈ హాట్‌నెస్ చూస్తుంటే ఒక వార్నింగ్ ఇవ్వాల్సిందేమో-- అంటూ సరదాగా కామెంట్లు పెడుతున్నారు.కేవలం ధరించిన దుస్తులే కాకుండా... విదేశీ గడ్డపై నవ్‌నీత్ ఆత్మవిశ్వాసం, రాజసమైన నడక అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అభిమాన పేజీలు ఈ లుక్‌ను ఒక ఫ్యాషన్ ఎడిటోరియల్‌తో పోల్చాయి. లండన్ వీధుల్లో ఆమె ఇస్తున్న ఈ అదిరిపోయే -సర్వ్-కు అభిమానులు ఫిదా అవుతున్నారు. ఓవరాల్ గా అవ్‌నీత్ కౌర్ తన లేటెస్ట్ రెడ్ కార్పెట్ లుక్‌తో మరోసారి ఫ్యాషన్ ఐకాన్‌గా నిరూపించుకున్నారు. గ్లోబల్ స్థాయిలో తనదైన ముద్ర వేస్తూ.. ప్రతి పోస్ట్‌తోనూ యువతలో క్రేజ్ పెంచుకుంటూ దూసుకుపోతున్నారు. ఈ బ్యూటిఫుల్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.



రాశి ఖన్నా అప్రయత్న మైన ఆకర్షణను నిర్వ చించింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965